# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 23, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శనివారం - 12 - ఏప్రిల్ - 2025


## ఇలాంటి సైకో గాళ్లను నడిరోడ్డుపై ఉరితీయాలి



- వదిన భారతి రెడ్డిపై కిరణ్ చేసిన వ్యాఖ్యల పట్ల షర్మిల ఏమన్నారంటే...!
- వైఎస్ భారతిపై ఐ-టీడీపీ కార్యకర్త కిరణ్ అనుచిత వ్యాఖ్యలు
- ఇటువంటి నీచపు వ్యాఖ్యలు తీవ్రవాదంతో సమానం అని ఆగ్రహం

## ఏపీకి చల్లని కబురు.. వారం రోజుల పాటు వర్షాలు

- కోస్తా, రాయలసీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయి



- రాజస్థాన్-కోస్తాంధ్ర మధ్య ఉపరితల ద్రోణి కొనసాగుతోంది
- హిమాలయ ప్రాంతం నుంచి పశ్చిమ మధ్య బంగాళాఖాతం వరకు మరో ద్రోణి విస్తరించి ఉంది

## బీహార్‌లో అకాల వర్షాల బీభత్సం.. 80 మంది మృతి!

బీహార్ రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్న అకాల వర్షాలు

మృతుల సంఖ్యపై మంత్రి విజయ్ కుమార్ ప్రకటన



మృతుల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున పరిహారం

బీహార్: అకాల వర్షాలు బీహార్ రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ఇప్పటివరకు 80 మంది మృతిచెందినట్టు ఆ రాష్ట్ర మంత్రి

# ఆడవాళ్ల వ్యక్తిత్వ హననం చేస్తే

# అదే వారికి చివరి రోజు

## ఏలూరు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన

- త్వరలో బీసీ సంరక్షణ చట్టం తీసుకువస్తాం
- తప్పులు చేసే వారి పట్ల చండశాసనుడిగా ఉంటా
- ఆడపిల్లల క్యారెక్టర్ గురించి చెడుగా మాట్లాడడమేంటని ఆగ్రహం
- వైసీపీ హయాంలో రాష్ట్రంలో స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి లేదు
- నాడు అసెంబ్లీలో తనను బూతులు తిట్టారు



ఏలూరు జిల్లా: సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం చేస్తే అదే వారికి చివరి రోజు అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఘాటుగా హెచ్చరించారు. ఏలూరు జిల్లా పర్యటనలో ఆయన మాట్లాడుతూ, తప్పులు చేసే వారి పట్ల చండశాసనుడిగా ఉంటానని స్పష్టం చేశారు వైసీపీ హయాంలో రాష్ట్రంలో స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి లేదని, ఇప్పుడు తప్పు చేసిన వారిని శిక్షించే బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని అన్నారు. వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ పై కూటమి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకున్న నేపథ్యంలో చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

మిగతా..2లో



## ప్రతిపక్షాలకు కుటుంబ ప్రయోజనాలే ముఖ్యం

ప్రతిపక్ష పార్టీలు అధికార కాంక్షతో కుటుంబ ప్రయోజనాలపై మాత్రమే దృష్టి సారిస్తున్నాయి

పార్టీ ఎటువంటి పదవీ కాంక్ష లేకుండా సమ్మిళిత అభివృద్ధి ఇతివృత్తంగా ముందుకుసాగుతోంది

వారణాసి: ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. ప్రతిపక్ష పార్టీలు అధికార కాంక్షతో కుటుంబ ప్రయోజనాలపై మాత్రమే దృష్టి సారిస్తున్నాయని విమర్శించారు. కానీ తమ పార్టీ ఎటువంటి పదవీ కాంక్ష లేకుండా సమ్మిళిత అభివృద్ధి ఇతివృత్తంగా మిగతా..2లో

## వెనక్కి తగ్గని చైనా.. అమెరికాపై సుంకాలు 125 శాతానికి పెంపు

ట్రంప్ టారిఫ్‌ల వేళ.. జిన్‌పింగ్ ఫస్ట్ రియాక్షన్

అమెరికా, చైనా ల మధ్య వాణిజ్యపరమైన ఉద్రిక్తతలు రోజురోజుకూ పెరుగుతున్నాయి

బెదిరింపులను ప్రతిఘటించడానికి ఐరోపా యూనియన్ తమతో కలిసిరావాలని పిలుపు

చైనా, యూరప్ తమ అంతర్జాతీయ బాధ్యతలను నెరవేర్చాల్సి ఉంది



ఢిల్లీ: అమెరికా, చైనా ల మధ్య వాణిజ్యపరమైన ఉద్రిక్తతలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులను డ్రాగన్ ఏమాత్రం ఖాతరు చేయడం లేదు. చైనా ఉత్పత్తులపై టారిఫ్‌లను యూఎస్ 145 శాతానికి పెంచితే.. డ్రాగన్ నుంచి అదే రియాక్షన్ మిగతా..2లో

## ఇంటింటికీ ఇంటర్నెట్.. మూహూర్తం ఫిక్స్..!

- రానున్న ఆరు నెలల్లో ప్రతి ఇంటికి టీ ఫైబర్ ద్వారా ఇంటర్నెట్ సేవలు అందించాలని ప్రభుత్వం లక్ష్యం




- టీ ఫైబర్ ఇకపై తెలంగాణ నెక్స్ట్ జెన్ టెక్నాలజీ పేరుతో ప్రతి ఇంటికీ ఇంటర్నెట్ సేవలు అందిస్తాం
- ఇప్పటికే 4 గ్రామాల్లోని 4 వేల ఇళ్లల్లో ప్రతి ఒక్కరూ టీ ఫైబర్ ద్వారా ఇంటర్నెట్ సేవలు వినియోగిస్తున్నారు

హైదరాబాద్: ప్రస్తుతం ఇంటర్నెట్ యుగం నడుస్తోంది. ప్రతి ఒక్కరూ ఇంటర్నెట్ కు అలవాటు పడిపోయారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం మిగతా..2లో

## పార్టీ 25 ఏళ్ల సభకుఅనుమతి నిరాకరణ..

- హైకోర్టులో బీఆర్ఎస్ పిటిషన్‌పై విచారణ వాయిదా
- ఏప్రిల్ 17వ తేదీలోపు సభ అనుమతిపై నిర్ణయం తీసుకోవాలి
- బీఆర్ఎస్ ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో సిల్వర్ జూబ్లీ బహిరంగ సభకు ప్లాన్
- కౌంటర్ దాఖలు చేయడానికి హోంశాఖ తరఫున ఈ నెల 21వ తేదీ వరకు సమయం




హైదరాబాద్: పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బీఆర్ఎస్ ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతు ర్తిలో సిల్వర్ జూబ్లీ బహిరంగ సభకు ప్లాన్ చేసింది. అయితే పోలీసులు ఆ సభకు అనుమతి నిరాకరించడంతో ఆ పార్టీ హైకోర్టును ఆశ్రయించింది. సభకు అనుమతిచ్చేలా పోలీసులను ఆదేశించాలని బీఆర్ఎస్ నేతలు తమ పిటిషన్‌లో కోరారు. ఈ నెల 27వ తేదీన ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సభ నిర్వహిస్తామని బీఆర్ఎస్ పార్టీ న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా ఈ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు మిగతా..2లో




## రూ. 10 వేల కోట్ల కుంభకోణానికి తెరలేపారు

- రేవంత్ ప్రభుత్వం ఆర్థిక నేరానికి పాల్పడుతోందన్న కేటీఆర్
- రేవంత్ కు ఒక బీజేపీ ఎంపీ సహకరిస్తున్నారని ఆరోపణ
- ఒక బ్రోకరేజ్ కంపెనీతో సంప్రదింపులు కూడా జరిపారన్న కేటీఆర్

## నెక్లెస్ రోడ్డులో జ్యోతిరావు పూలే విగ్రహం

### - ప్రకటించిన సిఎం రేవంత్ రెడ్డి

- పూలే జయంత్యుత్సవం సందర్భంగా ఘనంగా నివాళులు
- మహాత్మా జ్యోతిబా పూలే స్ఫూర్తి ప్రదాత అని, ఆయన స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటున్నాయి
- పూలే స్ఫూర్తితోనే సమగ్ర కుల గణన, బీసీలకు 42 శాతం కోటా రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ వంటి సామాజిక న్యాయ సాధికారత నిర్ణయాలు
- సామాజిక న్యాయానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు - భట్టి



హైదరాబాద్ : మహాత్మా జ్యోతిబా పూలే స్ఫూర్తి ప్రదాత అని, ఆయన స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం పూలే జయంత్యుత్సవం సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక ఉద్యమాలకు మార్గదర్శిగా, బహుజన చైతన్య దీప్తిగా నిలిచి వివక్షలపై పోరాడి, మహిళా విద్యకు విశేష కృషిమిగతా..2లో

# ఆ రోజు నేనేంటో మీకు తెలీదు...

# మీ సమస్యలేంటో నాకు అర్థం కాలేదు!

- మంగళగిరిలో ఇళ్ల పట్టాల పంపిణీ
- పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడం సంతోషం కలిగిస్తోందని వెల్లడి
- 2019లో తీసుకున్న నిర్ణయం తన జీవితాన్ని మార్చేసిందని స్పష్టీకరణ



మంగళగిరి: ఏపీ మంత్రి నారా లోకేశ్ నేడు మంగళగిరి నియోజకవర్గంలో పేదలకు శాశ్వత ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. మంగళగిరి డాన్ బాస్కో స్కూల్లో ఏర్పాటు చేసిన 'మన ఇల్లు-మన లోకేశ్' కార్యక్రమంలో పేదలకు ఇళ్ల పట్టాలు అందిస్తూ సంతోషంతో పొంగిపోయారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం తనకు ఆనందాన్నిస్తోందని పేర్కొన్నారు. తొలి ఎన్నికల్లో ఓటమి చవిచూసిన తనకు, మంగళగిరి ప్రజలు రెండోసారి చిరస్మరణీయ విజయం అందించారని, వారి కోసం శక్తిమేర కృషి చేస్తానని స్పష్టం చేశారు. మిగతా..2లో



## తెలంగాణ ప్రభుత్వానికి వెంకయ్యనాయుడు సూచన

తెలంగాణ జూనియర్ కాలేజీల్లో ద్వితీయ భాషగా సంస్కృతం అమలు చేయాలని భావిస్తున్నట్లు వార్తలు

మార్కుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకుంటే మాత్రం పునరాలోచన చేయాలని కోరిన వెంకయ్య

ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా మాజీ ఉపరాష్ట్రపతి

## అణు ఒప్పందంపై అమెరికాతో చర్చలు జరపనున్న ఇరాన్



ఇరాన్‌తో తన పరిపాలనా అధికారులు చర్చలు జరపనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 7వ తేదీన ఓ ప్రకటన విడుదల

## వారణాసిలో యువతిపై 23 మంది సామూహిక అత్యాచారం..



స్పందించిన ప్రధాని మోదీ

నిందితులపై చట్టం ప్రకారం కఠిన శిక్ష అమలు చేయాలి

## బీహార్‌లో అకాల వర్షాల బీభత్సం..80 మంది మృతి!

మొదటి పేజీ తరువాయి

ఇప్పటివరకు 80 మంది మృతిచెందినట్లు ఆ రాష్ట్ర మంత్రి విజయ్ కుమార్ మండల్ శుక్రవారం తెలిపారు. అకస్మాత్తుగా వచ్చిన భారీ వర్షాలు, పిడుగుల వల్ల భారీగా ప్రాణనష్టం జరిగిందని చెప్పారు. అలాగే పంటలకు కూడా అపార నష్టం కలిగిందన్నారు. ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టిందని, బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. మృతుల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున పరిహారం అందిస్తున్నామని తెలిపారు. సీఎం నితీశ్ కుమార్ కూడా భారీ వర్షాల కారణంగా ప్రాణాలు కోల్పోయిన కుటుంబాల పట్ల విచారం వ్యక్తం చేశారు. అటు రాష్ట్రీయ జనతాదళ్ నాయకుడు, ప్రతిపక్షనేత తేజస్వి యాదవ్ రాష్ట్రంలో అకాల వర్షాలు సృష్టిస్తున్న బీభత్సంపై 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సరైన పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. భారీ మొత్తంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగడం తీవ్రంగా బాధించిందని తేజస్వి యాదవ్ పేర్కొన్నారు. ఆకస్మిక వర్షాల కారణంగా గోదుమ రైతులు తీవ్రంగా నష్టపోయారని, గోదాములలో దాచిన పంట కూడా నాశనమైందన్నారు. బాధిత రైతులకు ప్రభుత్వం తగిన పరిహారం ఇవ్వాలని, వారిని అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## ఆ రోజు నేనేంటో మీకు తెలీదు... మీ సమస్యలేంటో నాకు అర్థం కాలేదు!

మొదటి పేజీ తరువాయి

అదే నాకు టర్నింగ్ పాయింట్

2019లో నేను తీసుకున్న నిర్ణయం నా జీవితాన్ని మార్చేసింది. 2019లో మంగళగిరిలో పోటీ చేయాలని నిర్ణయించుకున్నా. ఆనాడు నేనేంటో మీకు తెలియదు. మీ సమస్యలేంటో నాకు అర్థంకాలేదు. ఫలితంగా 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. దీంతో కసిగా పనిచేసి మంగళగిరి ప్రజల మనస్సు గెలుచుకోవాలని భావించా. ఎన్టీఆర్ సంజీవని పేరుతో ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందించాను. మహిళలకు శిక్షణ ఇచ్చి కుట్టుమిషన్లు అందజేయడంతో పాటు ఉపాధి కూడా కల్పిస్తున్నాం. మంగళగిరి ప్రీమియర్ లీగ్ ఏర్పాటుచేసి క్రీడలను ప్రోత్సహించాం. ఈ విధంగా మంగళగిరిలో 26 సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం.

మంగళగిరి ప్రజలు నా గౌరవం నిలబెట్టారు

2019 నుంచి 2024 వరకు నన్ను అనేక రకాలుగా అవమానించారు. మంగళగిరిలో గెలవలేదని హేళన చేశారు. సొంత కొడుకుని గెలిపించుకోలేకపోయారని చంద్రబాబు గారిని అన్నారు. ఆ సమయంలో 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను... దానిపక్కన సున్నా పెట్టి 53,000 ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఆనాడు మంగళగిరి ప్రజలను కోరాను. అందరికీ దిమ్మతిరిగి విధంగా 91 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపించారు. ఈ రోజు ఇన్ని మంచి కార్యక్రమాలు మంగళగిరి ప్రజల కోసం చేస్తున్నానంటే దానికి కారణం మీరు ఇచ్చిన మెజార్టీ... అని ఉద్వేగభరితంగా చెప్పారు.

## వారణాసిలో యువతిపై 23 మంది సామూహిక అత్యాచారం.. స్పందించిన ప్రధాని మోదీ

ఢిల్లీ: యూపీలోని వారణాసిలో ఇటీవల 19 ఏళ్ల యువతిపై సామూహిక అత్యాచారం జరిగిన విషయం తెలిసిందే. కాగా, ప్రధాని మోదీ వారణాసిలో పర్యటిస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం ఉదయం వారణాసిలో దిగిన వెంటనే పోలీసులు, కలెక్టర్‌తో మాట్లాడి, యువతిపై జరిగిన గ్యాంగ్ రేప్ గురించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం నిందితులపై చట్టం ప్రకారం కఠిన శిక్ష అమలు చేయాలని అధికారుల్ని ఆదేశించినట్లు సమాచారం. కాగా, వారణాసిలో ఓ 19 ఏళ్ల అమ్మాయిపై ఇటీవల 23 మంది... 6 రోజుల పాటు సామూహికంగా అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలికి మత్తు ఇచ్చి, అనేక చోట్ల కు తిప్పుతూ కీచకపర్వాన్ని కొనసాగించినట్లు విచారణలో తేలింది.

## అణు ఒప్పందంపై అమెరికాతో చర్చలు జరపనున్న ఇరాన్

వాషింగ్టన్ : అణు ఒప్పందానికి సంబంధించి తమతో చర్చిచడానికి అమెరికాకు ఓ మంచి అవకాశాన్ని ఇస్తున్నట్లు ఇరాన్ శుక్రవారం వెల్లడించింది. అణు ఒప్పందానికి సంబంధించి ఇరాన్, అమెరికా ఇరుదేశాలు శనివారం (ఏప్రిల్ 12) ఒమెన్ రాజధాని మస్కట్‌లో చర్చలు జరపనున్నాయి. ఇరాన్‌తో తన పరిపాలనా అధికారులు చర్చలు జరపనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 7వ తేదీన ఓ ప్రకటన విడుదల చేశారు. ట్రంప్ ప్రకటన మేరకు ఇరాన్ కూడా అమెరికాతో చర్చించడానికి సిద్ధమైంది. కాగా, మేము అమెరికాతో దౌత్య సంబంధాలపై చర్చించడానికి పూర్తి చిత్తశుద్ధితోనూ, మరింత అప్రమత్తతో కూడిన ఓ మంచి అవకాశాన్ని అమెరికాకు ఇస్తున్నాము. మేము తీసుకున్న ఈ నిర్ణయాన్ని అమెరికా అభినందించాలి. అమెరికా తన శత్రుత్వ వైఖరిని పక్కనపెడితే ఏ ఒప్పందమైన సాధ్యం' అని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఎస్మాయిల్ బఖై ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. రేపు జరగబోయే ఇరు దేశాల నేతల చర్చల్లో చమురు, అణు ఒప్పందాల లక్ష్యంగానే జరగనున్నాయి.

## ప్రతిపక్షాలకు కుటుంబ ప్రయోజనాలే ముఖ్యం

మొదటి పేజీ తరువాయి

సమ్మిళిత అభివృద్ధి ఇతివృత్తంగా ముందుకుసాగుతోందని అన్నారు. ఎన్డీఏ కూటమి నేతలంతా ప్రతి ఒక్క పౌరుడి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఫులే దంపతులను ఆదర్శంగా తీసుకొని తాము మహిళల విద్య, అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో రూ.3,880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ప్రధాని అక్కడి వారినుద్దేశించి ప్రసంగించారు. ప్రతిపక్షాలు 'పరివార్ కా సాథ్ పరివార్ కా వికాస్' (కుటుంబంతో కలిసి.. కుటుంబం కోసం) అనే విధానాన్ని అనుసరిస్తాయని ప్రధాని పేర్కొన్నారు. కానీ దానికి విరుద్ధంగా తామెప్పుడూ 'సబ్‌కా సాథ్..సబ్‌కా వికాస్' (అందరితో కలిసి..అందరి కోసం) నినాదంతో ముందుకువెళ్తామన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన ప్రాజెక్టుల్లో కూడా గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేశామని అన్నారు. వాటిలో 130 తాగునీటి ప్రాజెక్టులు, నాలుగు గ్రామీణ రోడ్లు, 100 కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు, 356 గ్రంథాలయాలు, పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నాయని ప్రధాని తెలిపారు. గతంలో పూర్వాంచల్‌లో ఆరోగ్య సౌకర్యాలు తక్కువగా ఉండేవని, కానీ నేడు కాశీ పూర్వాంచల్‌కు ఆరోగ్య రాజధానిగా మారుతోందని ప్రధాని అన్నారు. భారత్ అభివృద్ధి, వారసత్వం అనే రెండింటితో ముందుకువెళ్తోందని పేర్కొన్నారు. 2036లో నిర్వహించనున్న ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వాలని అనుకుంటుందని.. అందుకు అనుమతి తీసుకోవడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. తన సొంత నియోజకవర్గమైన కాశీ ఎప్పటికీ తనదేనని.. తాను కాశీకి చెందినవాడినని మోదీ పేర్కొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వానికి వెంకయ్యనాయుడు సూచన

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం జూనియర్ కాలేజీల్లో ద్వితీయ భాషగా సంస్కృతం అమలు చేయాలని భావిస్తున్నట్లు వచ్చిన వార్తలు విని విచారం కలిగిందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. మార్కుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకుంటే మాత్రం పునరాలోచన చేయాలని కోరారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఆయన పోస్ట్ చేశారు. "విద్యార్థులను మన మాతృభాషకు దూరం చేయడం మంచిది కాదు. సంస్కృతాన్ని బోధించడంలో తప్పులేదు. అదే సమయంలో మన సంస్కృతిని అందిపుచ్చుకునే దిశగా అమ్మ భాష ఆలంబనగా నిలుస్తుంది. అందుకే జాతీయ విద్యా విధానం-2020 కూడా దానికి ప్రాధాన్యత ఇచ్చింది. ఈ స్ఫూర్తిని అందిపుచ్చుకుని, విద్యార్థులను మాతృభాషకు మరింత చేరువ చేసే దిశగా తెలంగాణ సర్కార్ చర్యలు తీసుకోవాలని ఆకాంక్షిస్తున్నాను" అని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

## రూ. 10 వేల కోట్ల కుంభకోణానికి తెరలేపారు




హైదరాబాద్: తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. కంచ గచ్చిబౌలిలో పర్యావరణ విధ్వంసాన్ని సృష్టించారని విమర్శించారు. ఆ 400 ఎకరాలు అటవీ భూమి అని.. సుప్రీంకోర్టు తీర్పుల ఆధారంగా ఆ విషయాన్ని చెబుతున్నానని అన్నారు. రేవంత్ ప్రభుత్వం ఆర్థిక నేరానికి పాల్పడుతోందని... రూ. 10 వేల కోట్ల కుంభకోణానికి తెరలేపిందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీకి చెందిన ఒక ఎంపీ పూర్తి స్థాయిలో సహకరిస్తున్నారని కేటీఆర్ అన్నారు. ఒక బ్రోకరేజ్ కంపెనీతో సంప్రదింపులు కూడా జరిపారని తెలిపారు. ఎఫ్ఆర్బీఎంను బైపాస్ చేసి డబ్బులు ఇస్తామని... ఆ తర్వాత భూములు అమ్ముకోవచ్చని ఆ బ్రోకరేజ్ కంపెనీ తెలిపిందని అన్నారు. దీనికోసం సుప్రీంకోర్టు తీర్పులు, చట్టాలు, ఆర్బీఐ నిబంధనలను తుంగలో తొక్కారని విమర్శించారు.

## చేబ్రోలు కిరణ్ ను నారా లోకేశ్ పోషిస్తున్నారు
### అంబటి రాంబాబు

అమరావతి: మాజీ ముఖ్యమంత్రి జగన్ భార్య భారతిపై దారుణ వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ ను మంత్రి నారా లోకేశ్ పోషిస్తున్నారని మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు అన్నారు. వైసీపీ నేతలపై సుదీర్ఘ కాలంగా కిరణ్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నా ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. పోలీసుల అదుపులో ఉన్న మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ను కలిసేందుకు నల్లపాడు పీఎస్ కు అంబటి వచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మాధవ్ ను గత రాత్రి పోలీసులు ఎలా ట్రీట్ చేశారో తెలుసుకునేందుకు వచ్చానని అంబటి తెలిపారు. నల్లపాడు పీఎస్ నుంచి నగరపాలెం పీఎస్ కు మాధవ్ ను తరలిస్తామని పోలీసులు చెప్పారని వెల్లడించారు. కోర్టు ముందు ప్రవేశపెట్టే సమయంలో ఆయనను కలిసేందుకు అవకాశం కల్పిస్తామని చెప్పారని తెలిపారు.

# విశాఖలో రూ.1,370 కోట్లతో టీసీఎస్ కేంద్రం



అమరావతి: రాష్ట్రానికి మరో రూ.31,617 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. తద్వారా 32,633 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. ఆహారశుద్ధి, ఐటీ, ఇంధనం, ఐ అండ్ సీ రంగాల్లో 16 సంస్థలు పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నాయి. వాటి పెట్టుబడుల ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం సచివాలయంలో జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశం ఆమోదం తెలిపింది. విశాఖపట్నంలో రూ.1,370 కోట్లతో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కేంద్రం ఏర్పాటు ప్రతిపాదననూ ఆమోదించింది. దానిలో 12,000 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్ రూ.4,200 కోట్లు, మా మహామాయ ఇండస్ట్రీస్ రూ.2,063 కోట్లు వంటి పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకు 5 ఎస్ఐపీబీ సమావేశాలు జరగ్గా.. వాటిలో 57 సంస్థలకు సంబంధించిన రూ.4,71,379 కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. ఈ పెట్టుబడులతో మొత్తం 4,17,188 ఉద్యోగాలు లభించనున్నాయి. వైకాపా అయిదేళ్ల పాలనలో కేవలం అయిదు ఎస్ఐపీబీ సమావేశాలు మాత్రమే జరగ్గా.. కూటమి అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే 5 సమావేశాలు నిర్వహించడం విశేషం.

ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరకు భూములు: లోకేశ్

ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరలకు భూములు కేటాయించాలని సమావేశంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ముఖ్యమంత్రిని కోరారు. తక్కువ ధరకు భూములిస్తే మరిన్ని ఐటీ కంపెనీల్ని రాష్ట్రానికి ఆకర్షించే అవకాశం ఉంటుందన్నారు. దీనిపై సీఎం సానుకూలంగా స్పందించారు. లోకేశ్ సూచనకు తగ్గట్లు ఐటీ విధానాన్ని సవరించి తీసుకురావాలని సూచించారు.

ఉత్పత్తి ఎప్పుడు ప్రారంభిస్తారో స్పష్టంగా కనుక్కోండి

రాష్ట్రానికి పెట్టుబడులు రావడం ఎంత ముఖ్యమో, అవి క్షేత్రస్థాయిలో కార్యరూపం దాల్చడం అంతే ముఖ్యమని ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. అనుకున్న సమయానికి పరిశ్రమలు ఉత్పత్తి ప్రారంభించేలా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. ఏ ప్రాజెక్టుకైనా అనుమతిచ్చేటప్పుడే.. ఆ సంస్థ ఏ తేదీన ఉత్పత్తి ప్రారంభిస్తుందన్న అంశంపై స్పష్టత తీసుకోవాలన్నారు. ఆ గడువుకు అనుగుణంగా దశలవారీగా ప్రాజెక్టుల్లో పురోగతి ఉందో లేదో పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు ఎన్ని సంస్థలు ఉత్పత్తి ప్రారంభించాయి? ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయి? అన్న అంశాలతో తదుపరి ఎస్ఐపీబీ సమావేశం నాటికి నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించారు. ఏ సంస్థ ఎవరెవరికి ఉద్యోగం ఇచ్చిందన్న వివరాలతో పోర్టల్ రూపొందించాలని స్పష్టం చేశారు.

## పార్టీ 25 ఏళ్ల సభకు అనుమతి నిరాకరణ..

మొదటి పేజీ తరువాయి




పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా ఈ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం.. ఏప్రిల్ 17వ తేదీలోపు సభ అనుమతిపై నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీనిపై ప్రభుత్వ తరపు న్యాయవాది స్పందిస్తూ.. బీఆర్ఎస్ సభ అనుమతిపై పరిశీలిస్తున్నామని, వారం రోజుల్లో అనుమతిపై నిర్ణయం తీసుకుంటామని హైకోర్టుకు తెలిపారు. ప్రభుత్వ తరపు న్యాయవాది వాదనలపై స్పందించిన ధర్మాసనం.. ఈ నెల 17లోపే నిర్ణయం తీసుకోవాలని సూచించింది. అటు హోంశాఖ ముఖ్య కార్యదర్శి, వరంగల్ పోలీస్ కమిషనర్, కాజీపేట ఏసీపీలను బీఆర్ఎస్ ప్రతివాదులుగా చేర్చింది. హైకోర్టు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయడానికి హోంశాఖ తరఫున ఈ నెల 21వ తేదీ వరకు సమయం కోరారు. అయితే, సభకు ఏర్పాట్లు చేసుకోవలసి ఉన్నందున ఈ నెల 17వ తేదీ నాటికి కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.

## తప్పులు చేసే వారి పట్ల చండశాసనుడిగా ఉంటా

మొదటి పేజీ తరువాయి

నేపథ్యంలో చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నాడు అసెంబ్లీలో తనను బూతులు తిట్టారని చంద్రబాబు వెల్లడించారు. అది కౌరవ సభ అని, గౌరవ సభగా మారాకే మళ్లీ సీఎంగా అసెంబ్లీలో అడుగుపెడతానని చెప్పానని గుర్తు చేసుకున్నారు. ఆడపిల్లల వ్యక్తిత్వాల గురించి చెడుగా మాట్లాడితే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. త్వరలో బీసీ సంరక్షణ చట్టం తీసుకువస్తామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. మహాత్మా జ్యోతి రావు పూలే గారి స్ఫూర్తితో ఈచట్టం తెస్తున్నామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ వచ్చాకే వెనుకబడిన వర్గాలకు న్యాయం జరిగిందిన అన్నారు. బీసీలకు ఉద్యోగాల్లో 33 శాతం, స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించామని చెప్పారు. జిల్లాల వారీగా బీసీ భవన్ ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని వెల్లడించారు. బీసీ వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యత అని చంద్రబాబు స్పష్టం చేశారు. రాజధాని అమరావతిలో బీసీ విద్యార్థుల కోసం సివిల్స్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్లు ఇస్తున్నామని, ఈ ఏడాది లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చడమే లక్ష్యమని చంద్రబాబు వెల్లడించారు. త్వరలోనే అందరికీ తల్లికి వందనం అందిస్తామని చెప్పారు. ముఖ్యంగా, రాష్ట్ర రైతాంగానికి అండగా ఉంటామని, లాభదాయకమైన వాణిజ్య పంటలను ప్రోత్సహిస్తామని తెలిపారు. మే నెల నుంచి రైతులకు విడతల వారీగా రూ.20 వేలు అందజేస్తామని వివరించారు. కోర్టు సమస్యలు పరిష్కరించి త్వరలోనే చింతలపూడి ప్రాజెక్టు పూర్తి చేస్తామని అన్నారు. పీ-4తో సరికొత్త కార్యాచరణకు శ్రీకారం చుట్టామని చంద్రబాబు తెలిపారు. సంపద అనేది ఒకరికే పరిమితం కాకూడదని అభిప్రాయపడ్డారు. 10 మంది సంపన్నులు 20 మంది పేదలకు చేయూతనివ్వాలన్నదే తమ అభిమతం అని వివరించారు. ఆగిరిపల్లిలో 206 పేద కుటుంబాలను గుర్తించామని, అర్హులందరికీ స్థలం ఇచ్చి ఇల్లు కట్టాకే మళ్లీ ఓట్లు అడుగుతామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం అనువుగాని ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇచ్చిందని విమర్శించారు.

## సైకో గాళ్లను నడిరోడ్డుపై ఉరితీయాలి

అమరావతి: వైసీపీ అధినేత జగన్ అర్ధాంగి వైఎస్ భారతి రెడ్డిపై ఐ-టీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ చేసిన అసభ్యకర వ్యాఖ్యల పట్ల ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల స్పందించారు. భారతి రెడ్డిపై సోషల్ మీడియా వేదికగా చేసిన వ్యాఖ్యలు చాలా బాధాకరమని పేర్కొన్నారు. ఇలాంటి నీచపు వ్యాఖ్యలు తీవ్రవాదంతో సమానం... ఈ సైకో గాళ్లను నడిరోడ్డుపై ఉరి తీసినా తప్పులేదు అంటూ నిప్పులు చెరిగారు. తప్పుడు కూతలు కూసిన వెధవలను, రేటింగ్స్ కోసం ప్రోత్సహించే యూట్యూబ్ చానళ్లపై కఠిన చర్యలు ఉండాల్సిందేనని షర్మిల స్పష్టం చేశారు. "కూటమి ప్రభుత్వాన్ని సాటి మహిళగా డిమాండ్ చేస్తున్నాను. సమాజం ఇలాంటి మకిలి చేష్టలను హర్షించదు. ఏ పార్టీకి చెందిన వాళ్లయినా, వాళ్లు ఎంతటి వాళ్లయినా శిక్ష పడాల్సిందే. వ్యక్తిత్వ హననానికి పాల్పడే నీచపు వ్యవస్థ ఒక్క మన రాష్ట్రంలోనే ఉంది. ఈ విష సంస్కృతికి బీజం వేసింది వైసీపీ, టీడీపీలే. సోషల్ మీడియా వేదికగా అసభ్యకర పోస్టులు పెట్టే సైతాన్ సైన్యానికి రెండు పార్టీలే ఆదర్శం. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఉచ్చం, నీచం, మానం, మర్యాద లేకుండా ప్రవర్తించారు. రక్త సంబంధాన్ని మరిచారు... రాజకీయ కక్షతో కుటుంబాలను రోడ్డు మీదికి లాగారు... మనిషి పుట్టుకను అనుమానించి రాక్షసానందం పొందారు... అన్యం పుణ్యం ఎరుగని పసిపిల్లలను సైతం లాగారు... అక్రమ సంబంధాలు అంటగట్టారు. మీరు పెంచి పోషించిన కాలకేయులే ఇప్పుడు వ్యవస్థను భ్రష్టుపట్టించారు. ఈ దారుణ సంస్కృతిని వెలివేయడానికి అన్ని పార్టీలు ముందుకు రావాలి" అని షర్మిల పేర్కొన్నారు.

## నెక్లెస్ రోడ్డులో జ్యోతిరావు పూలే విగ్రహం ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి



బహుజన చైతన్య దీప్తిగా నిలిచి వివక్షలపై పోరాడి, మహిళా విద్యకు విశేష కృషి చేశారని గుర్తు చేశారు. పూలే స్ఫూర్తితోనే సామాజిక సాధికారత కోసం తెలంగాణలోని ప్రజా ప్రభుత్వం తీసుకున్న సమగ్ర కుల గణన, బీసీలకు 42 శాతం కోటా రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ వంటి సామాజిక న్యాయ సాధికారత నిర్ణయాలు తీసుకున్నట్లు సీఎం చెప్పారు. స్టాచ్యూ కోసం స్థల పరిశీలన మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహం ఏర్పాటు విషయంలో తెలంగాణ ప్రభుత్వం ముందడుగు వేసింది. ఆయన జయంతి రోజే హైదరాబాద్ నెక్లెస్ రోడ్ ఐమాక్స్ సమీపంలో ఆయన విగ్రహ ఏర్పాటుకు సీఎం రేవంత్‌రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, పలువురు ఎమ్మెల్యేలు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, బీసీ సంఘాల నేతలు జాజుల శ్రీనివాస్‌గౌడ్, తదితరులతో కలిసి సీఎం స్థలాన్ని పరిశీలించారు. స్టాచ్యూ స్థలం కోసం సర్వే చేసి పూర్తిస్థాయి ప్రణాళికలతో నివేదికను అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. భవిష్యత్‌లో ట్రాఫిక్ తదితర సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుని డిజైనింగ్ రూపకల్పన చేయాలని చేయాలని సూచించారు.

### సామాజిక న్యాయానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు - భట్టి

సామాజిక న్యాయం కోసం పెద్ద ఎత్తున పోరాటం చేసి, ఆ వర్గాలకు దిశా నిర్దేశం చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కొనియాడారు. శుక్రవారం యూసఫ్ గూడ సమీపంలోని సీడీఎస్ కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం డిప్యూటీ సీఎం మీడియాతో మాట్లాడారు. దేశంలోని అనేకమంది వెనుకబడిన వర్గాలు ప్రధానంగా మహిళలకు సామాజిక న్యాయం జరగాలని జ్యోతిరావు పూలే పెద్ద ఎత్తున పోరాటం చేశారని గుర్తు చేశారు. సమాజంలో బడుగు బలహీన వర్గాల కోసం పనిచేయాలన్న ఆలోచన ఉన్న ప్రతి ఒక్కరు పూలే జయంతి సందర్భంగా మరోసారి ఆ వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేయాలని కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పూలే గురువుగా భావించి వారి సిద్ధాంతాలను ఆచరణలో పెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, సీడీఎస్ నిర్వాహకులు మల్లేపల్లి లక్ష్మయ్య, సీనియర్ జర్నలిస్టు రామచంద్ర మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వెనక్కి తగ్గని చైనా.. అమెరికాపై సుంకాలు 125 శాతానికి పెంపు

మొదటి పేజీ తరువాయి



చైనాపై విధించిన సుంకాలను మొత్తంగా లెక్కిస్తే 145శాతంగా ఉంటాయని శ్వేతసౌధం కార్యనిర్వాహక ఉత్తర్వు వెల్లడించింది. ఈ నేపథ్యంలో తాము విధించిన 84 శాతం సుంకాలను 125 శాతానికి పెంచుతూ తాజాగా చైనా ప్రకటించింది. శనివారం నుంచి ఇవి అమల్లోకి వస్తాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దీనిని ఒక నంబర్ గేమ్‌గా అభివర్ణించిన మంత్రిత్వ శాఖ.. ఆర్థికంగా ఎలాంటి ప్రభావం ఉండదని వ్యాఖ్యానించింది. ఈ తతంగమంతా ఆచరణాత్మక ప్రాముఖ్యత లేనిదని, దీర్ఘకాలంలో రెండు దేశాలపైనా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని చెప్పింది. చైనా వస్తువులపై విధించిన పరస్పర సుంకాలను తొలగించే దిశగా అమెరికా నిర్ణయం తీసుకోవాలని కోరింది. ఇకనుంచి యూఎస్ వేసే టారిఫ్‌లను తాము పట్టించుకోబోమని స్పష్టం చేసింది. వాషింగ్టన్ సుంకాలపై బీజింగ్ ప్రపంచ వాణిజ్య సంస్థలో దావా వేయనున్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. అమెరికా విధించిన సుంకాలపై చైనా ప్రజల్లో ఆందోళనలు నెలకొన్నాయి. అమెరికాకు తమ ఉత్పత్తులను ఎగుమతి చేసే కంపెనీలు ఉద్యోగులకు లేఆఫ్‌లు ప్రకటిస్తున్నాయని సోషల్ మీడియాలో పోస్టులు వెల్లువెత్తుతున్నాయి. సుంకాలపై అమెరికాతో తీవ్రంగా తలపడుతున్న చైనా కాస్త వెనక్కి తగ్గిన సంగతి తెలిసిందే. బెదిరింపులకు తలొగ్గబోమంటూనే చర్చలకు సిద్ధమని ప్రకటించింది. అమెరికా సుంకాల యుద్ధమే చేయాలనుకుంటే.. తుదివరకూ తామూ పోరాడతామని చైనా వాణిజ్యశాఖ అధికార ప్రతినిధి యాంగ్‌కియాన్ పేర్కొన్నారు. 'చైనాతో డీల్ చేయాలంటే.. ఒత్తిళ్లు, బెదిరింపులు, బ్లాక్‌మెయిళ్లు సరైన మార్గం కాదు. రెండు దేశాలు కలిసి కూర్చుని విభేదాల పరిష్కారానికి కృషి చేస్తాయని ఆశిస్తున్నాం. పరస్పర గౌరవం అనే సిద్ధాంతాల ఆధారంగా చర్చలు జరగాలి' అని యాంగ్‌కియాన్ అన్నారు.

ట్రంప్ టారిఫ్‌ల వేళ.. జిన్‌పింగ్ ఫస్ట్ రియాక్షన్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాపై టారిఫ్‌ల మోత మోగిస్తున్నారు. ఈనేపథ్యంలో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ తొలిసారి స్పందించినట్లు డ్రాగన్ ప్రభుత్వ మీడియా సంస్థ జిన్హువా పేర్కొంది. అమెరికా విధించిన 145 శాతం సుంకాలను ఏకపక్ష బెదిరింపుగా జిన్‌పింగ్ అభివర్ణించారు. బెదిరింపులను ప్రతిఘటించడానికి ఐరోపా యూనియన్ తమతో కలిసిరావాలని పిలుపునిచ్చారు. చైనా, యూరప్ తమ అంతర్జాతీయ బాధ్యతలను నెరవేర్చాల్సి ఉందన్నారు. అప్పుడే తమ సొంత చట్టబద్ధ హక్కులు, ప్రయోజనాలను కాపాడుకోవడానికి వీలవుతుందన్నారు. అంతేగాకుండా అంతర్జాతీయ పారదర్శకత, న్యాయాన్ని కాపాడొచ్చని చెప్పారు. బీజింగ్‌లో స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్‌తో భేటీ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు.

## ఏపీకి చల్లని కబురు.. వారం రోజుల పాటు వర్షాలు



విశాఖపట్నం: ఏపీలో ఎండలు మండిపోతున్నాయి.. ఈ సమయంలో విశాఖ వాతావరణ శాఖ చల్లటి కబురు చెప్పింది. రాష్ట్రంలో వారం రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. కోస్తా, రాయలసీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయని తెలిపింది. రాజస్థాన్-కోస్తాంధ్ర మధ్య ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. హిమాలయ ప్రాంతం నుంచి పశ్చిమ మధ్య బంగాళాఖాతం వరకు మరో ద్రోణి విస్తరించి ఉంది. వీటి ప్రభావంతో రాగల వారం రోజులు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ఉష్ణోగ్రతలు సాధారణంగా ఉండే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

కాగా, గురువారం కురిసిన వర్షాలకు ప్రకాశం జిల్లా కురిచేడు, మర్రిపూడి, గిద్దలూరు, పామూరు, దర్శి, పొదిలి మండలాల్లో ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. దర్శి మండలం చందలూరు, వెంకటచలంపల్లి, మారెడ్డిపల్లి, బసిరెడ్డిపల్లి, అబ్బాయిపాలెం, మల్లవరం, చిదంబరంపల్లి, గొల్లపల్లి, కుంచేపల్లి పాములపాడు గ్రామాల్లో బొప్పాయి తోటలకు తీవ్రనష్టం వాటిల్లింది. మిరప, పొగాకు పంటలు దెబ్బతిన్నాయి. తిరుపతి రూరల్, చంద్రగిరి, రామచంద్రాపురం మండలాల్లో భారీ వర్షం కురిసింది.

## ఇంటింటికీ ఇంటర్నెట్.. మూహూర్తం ఫిక్స్..!




హైదరాబాద్: ప్రస్తుతం ఇంటర్నెట్ యుగం నడుస్తోంది. ప్రతి ఒక్కరూ ఇంటర్నెట్ కు అలవాటు పడిపోయారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇంటింటికీ ఇంటర్నెట్ అందించే యోచనలో ఉంది. రానున్న ఆరు నెలల్లో ప్రతి ఇంటికి టీ ఫైబర్ ద్వారా ఇంటర్నెట్ సేవలు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు టీ ఫైబర్ ఇకపై తెలంగాణ నెక్స్ జెన్ టెక్నాలజీ పేరుతో ప్రతి ఇంటికీ ఇంటర్నెట్ సేవలు అందిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. బేగంపేటలోని సెంటర్ పాయింట్ భవనంలో నూతనంగా ఏర్పాటైన తెలంగాణ ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ కార్యాలయాన్ని మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. అనంతరం మాట్లాడారు. 'టీ ఫైబర్ ప్రాజెక్టు కేవలం ఇంటర్నెట్ సేవలను అందించడానికి మాత్రమే పరిమితం కాదని.. దీని ద్వారా టెలిఫోన్, కంప్యూటర్, స్మార్ట్ టెలివిజన్ సేవలను కూడా ప్రతి ఇంటికి అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఇప్పటికే 4 గ్రామాల్లోని 4 వేల ఇళ్లల్లో ప్రతి ఒక్కరూ టీ ఫైబర్ ద్వారా ఇంటర్నెట్ సేవలు వినియోగిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 424 మండలాల్లోని 8,891 గ్రామ పంచాయతీలకు అనుసంధానం చేశామన్నారు. వీటిలో 336 మండలాల్లోని 7,187 గ్రామాల్లో ఇంటర్నెట్ సేవలు అందుకోవడానికి సిద్ధంగా ఉన్నాయని వివరించారు. సుమారు 45 వేల కిలోమీటర్ల పొడవున ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందుబాటులోకి రానున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. ఆ తర్వాత తెలంగాణ ఫైబర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా శ్రీధర్‌బాబు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీ ఫైబర్ ఎండీ వేణు ప్రసాద్,టీ ఫైబర్ బిజినెస్ హెడ్ శ్రీ కుమార్, ఐటీ శాఖ డిప్యూటీ సెక్రటరీ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు.

## కల్తీ కల్లు బాధితులను పరామర్శించిన జాతీయ మానవ హక్కుల కమిటీ.



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):7 తారీఖు మరియు 8 తారీఖు నా జరిగిన కల్తీ కల్లు విషయంలో బాన్సువాడ బీర్కూర్ మరియు గాంధారి మండలంలోని ఆయా గ్రామాల వ్యక్తులు మొత్తం 92 మంది అస్వస్థతకు గురయ్యారు దీని పై ఈరోజు వాస్తవ పరిస్థితి ఏమిటి అని జాతీయ మానవ హక్కుల సంఘం తరుపున కామారెడ్డి జిల్లా చైర్మన్ విజయ భాస్కర్ రావు జిల్లా సహాయ కార్యదర్శి కటికేం రాజారెడ్డి జిల్లా కన్వీనర్ రవీంద్ర రెడ్డి మరియు జిల్లా మీడియా ఇంచార్జీ నారాయణ వెళ్లి బాధితులను పరామర్శించారు అలాగే ధామరాంచ మరియు ధుర్కి గ్రామాలను సందర్శించి ధామరంచ గ్రామం లో బస్తీ దావాఖానా లో డాక్టర్ సాగర్ గారికి కలిసి విషయాన్ని క్లుప్తంగా తెలుసుకొని స్వయంగా బాధితుడు రవీందర్ మీసాల గారు నిజామాబాద్ ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్తే 50000 రూపాయలు కూడా ఖర్చులు అయింది అని బాధితుడు వాపోయాడు గంగారాం అనే బాధితుడు కి 10000 రూపాయలు ఖర్చులు అయింది అని అన్నారు దీనికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే వారి నుంచి నష్టపరిహారం కూడా ఇప్పించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ కామారెడ్డి జిల్లా చైర్మన్ ఆధ్వర్యాన సందర్శించి ఈ యొక్క విషయం మీడియా ద్వారా కామారెడ్డి జిల్లా మద్యపాన నిషూ సంస్థ సూపరింటెండెంట్ గారికి విషయం తెలియజేశారు దీనిపై గట్టి నిషూ పెట్టి ప్రజల ప్రాణాలకు ముప్పు జరిగే పదార్థాలు వినియోగం చేస్తున్నా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించిన సంగెం మండల్ నాయకులు



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్): మాత్మ జ్యోతిరావు పూలే అని పిలువబడే జ్యోతిరావు అసలు పేరు గోవిందరావు పూలే ఆయన జననం 18 27వ సంవత్సరంలో మహా మేధావి ఏప్రిల్, 28 నా మరణించడం జరిగిన ప్రసిద్ధి సామాజిక కార్యకర్తగా మరియు రచయితగా పూలే అంటరానితనము నిర్మూలన కులాల ప్రజల్లోకి విద్య వ్యాప్తంగా కొనసాగించినాడు పూలే 1848 పూణేలో బాలికల కోసము మొదటి పాఠశాలను ప్రారంభ మించినాడు పూలే అనుచరులు అట్టడుగు కులాలు ప్రజలకు సమాన హక్కులను సాధించడానికి సత్యశోధన సమాజ సేవను స్థాపించినారు జ్యోతిరావు పూలను యావత్ భారతదేశ ప్రజలందరూ ఘనంగా జయంతిని జరుపుకొని ఆ మేధావిని కొనినాడారు జయంతి వేడుకలు సంగెం గ్రామ మాజీ సర్పంచ్ గుండేటి ఎల్లయ్య వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సంగెం మండల్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మెట్టుపల్లి ఏలియా జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించినారు.

## పరకాల నియోజక వర్గం 17వ డివిజన్ వసంతాపూర్ లో గావ్ చలో, బస్తీ చలో ప్రోగ్రామ్



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో గత 11 సంవత్సరాలలో మోడీ చేసిన సంస్కరణల గురించి ప్రజలకు తెలియపరుస్తూ 17వ డివిజన్ వసంతపూర్లో డివిజన్ అధ్యక్షుడు బొజ్జం విజయ్ ఆధ్వర్యంలో ఇంచార్జిగా కంది క్రాంతి కుమార్ విచ్చేసి మోడీ చేసిన సంస్కరణ గురించి, మరియు వక్ఫ్ బోర్డు బిల్లుకు , మోడీ ప్రభుత్వం ఇస్తున్న ఉచిత రేషన్ సరఫరా గురించి వివరించడం జరిగింది.ఈ ప్రోగ్రాంలో వసంతాపూర్ బూతు నెంబర్186,అధ్యక్షులు ఊరుగొండ రాకేష్, కోఆర్డినేటర్ మౌరకోటి, కంటెస్టెడ్ కార్పొరేటర్ సైండ్ల సాయిల్ , డివిజన్ ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ రెడ్డి, బట్ట మేకల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు కుసుమ రాము స్తంభంపల్లి బూత్ అధ్యక్షుడు ధూమాల రవి, గాడేపల్లి బూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, అరుణ్ , సాయి, శివ, భరత్, దిలీప్ పరకాల సోషల్ మీడియా జాయింట్ కన్వీనర్ వురుగొండ రాకేష్ మరియు ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## భీమాశంకర్ జ్యోతిర్లింగాన్ని దర్శించుకున్న కర్క నాగరాజు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,(శుభోదయం న్యూస్), ఏప్రిల్ 11: కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కర్క నాగరాజు తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ రోజు మహారాష్ట్ర రాష్ట్రంలో ఉన్నటువంటి 12 జ్యోతిర్లింగలలో ఒకటైన భీమాశంకర్ జ్యోతిర్లింగాన్ని దర్శించుకొని స్వామి వారి ఆశీస్సులు తీసుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించిన.. బిసి నాయకులు ప్రకాష్ ముదిరాజ్ దంపతులు..



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్ ),ఏప్రిల్ 11: కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర శ్రామిక మహిళ అధ్యక్షురాలు ఎ. శారద ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాత్మ జ్యోతిరావు పూలే అని పిలువబడే జ్యోతిరావు అసలు పేరు గోవిందరావు పూలే ఆయన జననం 18 27వ సంవత్సరంలో మహా మేధావి ఏప్రిల్, 28 న మరణించడం జరిగినది. ప్రసిద్ధి సామాజిక కార్యకర్తగా మరియు రచయితగా పూలే అంటరానితనము నిర్మూలన కులాల కుమ్ములాట ఉన్న రోజుల్లోనే, ప్రజల్లోకి విద్యను కొనసాగించినాడు. పూలే 1848 పూణేలో బాలికల కోసము మొదటి పాఠశాలను ప్రారంభించినారు. పూలే అనుచరులు అట్టడుగు కులాలు ప్రజలకు సమాన హక్కులను సాధించడానికి సత్యశోధన సమాజ సేవను స్థాపించినారు.జ్యోతిరావు పూలె ను యావత్ భారతదేశ ప్రజలందరూ ఘనంగా జయంతిని జరుపుకొని కొనియాడారు. అలాగే ఇక్కడ స్థాపించబోయే మహాత్మ పూలే విగ్రహం తో పాటు సావిత్రిబాయి పూలే విగ్రహం కూడా ఏర్పాటు చేయాలి అని అన్నారు. ఎందుకంటే ప్రత్యేకంగా మహిళలకు విద్యను నేర్పించడానికి ఆమె ఎంత కృషి చేశారో మనము అనునిత్యం గుర్తు చేసుకోవాలి అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ మహేందర్, మాజీ కార్పొరేటర్ తూమ్ శ్రవణ్ కుమార్, బిసి వికాస్ రాష్ట్ర అధ్యక్షులు బాసెట్టి నర్సింగరావు, కర్క పెంటయ్య, అంబటి శ్రీనివాస్, జిల్లా గోపాల్, ఐలయ్య యాదవ్, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాజిక విప్లవానికి నాంది పలికిన మహాత్మా జ్యోతిబాపూలే



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):సామాజిక విప్లవానికి నాంది పలికిన మహాత్మా పూలేడిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ భారత దేశంలో మనిషిని మనిషి గా చూడ నిరాకరించిన అసమాన కులవ్యవస్థ నిర్మూలన కొసం పోరాడి తన జీవితాంతాన్ని త్యాగం చేదిన తొలి సామాజిక విప్లవ దార్శనికుడు మహాత్మ జ్యోతి రావు పూలే అని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ కొనియాడారు. పూలే 199 వవ జయంతి ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రము లో ని అంబేద్కర్ భవన్ లో దళిత బహుజన ఫ్రంట్ ,(డిబిఎఫ్) అధ్వర్యంలో శుక్రవారంనాడు మహాత్మాపూలే,సావిత్రి బాయి,డాక్టర్ బి.అర్.అంబేద్కర్ ,జగ్జీవన్ రామ్ ల చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ సామాజిక విప్లవానికి నాంది పలికిన పూలే బాటలో ప్రయాణించాలన్నారు.బాలికలకు,అతి శూద్రులకు పాఠశాలలు పెట్టి విద్య ను నెర్పి విద్య చైతన్యాన్ని కి పునాదులు వేశారన్నారు. విద్య ను ఆయుధంగా మలిచారన్నారు. మహాత్మా పూలే ను పాథర్ ఆఫ్ ఇండియన్ రివల్యూషనరీ అని డాక్టర్ అంబేద్కర్ కొనియాడారని గుర్తు చేసారు. బానిసత్వం,అధిపత్యానికి వ్యతిరేకంగా ఎస్సీఎస్టీ బిసి మైనారిటి లు ఐక్యంగా రాజ్యాధికారం కొసం ఉద్యమించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి రవి,ఉపాధ్యాయులు కొటగిరి మల్లి కార్జున్ ,ఉపాధ్యాయులు యాకయ్య,ఖలిల్,అజిద్ పవార్, సిపిఐ జుక్కల్ నియోజకవర్గ కార్యదర్శి సురెష్ ,పర్శారామ్, యువజన సామాజిక కార్యకర్తలు డాక్టర్ బాలకృష్ణ, రాహుల్ యాదవ్,అంగన్ వాడి టిచర్ శివ జ్యోతి, దళిత నేత మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో అన్ని గ్రామాలలో సిపిఐ పార్టీ పోటీ చేస్తుంది-యానాల దామోదర్ రెడ్డి



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కౌన్సిల్ సమావేశం సలిగంజి కృష్ణ కుమార్ అధ్యక్షతన దేవిశ్రీ గార్డెన్లో జరిగినది.ఈ సమావేశాన్ని ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సంస్థగతంగా అన్ని గ్రామాలలో సిపిఐ పార్టీ గ్రామ శాఖలలో మహాసభలు నిర్వహించుకోవలసి ఉన్నది పార్టీ బలోపేతానికి ఈ మహాసభలు వేదిక కానున్నాయి సిపిఐ పార్టీ పుట్టి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆల్ ఇండియా పార్టీ నిర్ణయం మేరకు 2026 డిసెంబర్ వరకు వార్షికోత్సవ శతజయంతి వార్షికోత్సవాలు నిర్వహించుకోవాల్సి ఉన్నదని అన్నారు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా వేములకొండలో గొప్ప బహిరంగ సభ నిర్వహించడం జరిగిందని అన్నారు. సంస్థగతపరంగా గ్రామ శాఖమహాసభలు,ఏప్రిల్ చివరి వరకు గ్రామ శాఖ మహాసభలు నిర్వహించి మే నెలలో మండల మహాసభలు నర్సాపురం గ్రామంలో నిర్వహించాలని నిర్ణయించడం జరిగినది అని అన్నారు.వలిగొండలో శతజయంతి ఉత్సవాల సందర్భంగా వలిగొండ లో మే చివరలో వలిగొండ మండల కేంద్రంలో వెయ్యి మందితోని శత జయంతి ఉత్సవాల బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించడం జరిగినది అని అన్నారు రాబోయే స్థానిక ఎన్నికలలో అన్ని గ్రామ శాఖలలో సర్పంచ్,ఎంపిటీసీ జెడ్పీటీసీ స్థానాలకు పోటీ చేయాలని పార్టీ నిర్ణయించినది,అని అన్నారు.అనంతరం కౌన్సిల్ మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య,కౌన్సిల్ సభ్యులు బాలగోని సత్యనారాయణ,ఎల్లంకి మహేష్, పులి పలుకులు మల్లేశం, సల్వాద్రి రవీందర్, కట్ల యాదగిరి, సుద్దాల సాయికుమార్, మచ్చ లక్ష్మీనారాయణ, మేడి దేవేందర్,చేగురి పాపయ్య, అంబటి అంజయ్య, పోషబోయిన బొందయ్యా, రాచమల్ల లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ సిమెంట్ ధరలని తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం రాస్తారోకో



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కేంద్ర బిజెపి ప్రభుత్వం సామాన్య ప్రజలపై నడ్డి విరిచే విధంగా వేసిన గ్యాస్, సిమెంట్ ధరల్ని వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నల్గొండ భువనగిరి రహదారిపై గ్యాస్ సిలిండర్ తో రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇటీవల రాష్ట్రాలలో ఎన్నికలు అయిపోయిన తర్వాత ప్రజలపై భారాలు వేసేందుకు సిద్ధపడిందని అందులో భాగంగానే గ్యాస్ పై 50 రూపాయలు,సిమెంట్ పై 100 రూపాయలు ధరల్ని పెంచిందని వెంటనే పెంచిన ధరల్ని తగ్గించాలని డిమాండ్ చేశారు.సామాన్యులపై పారాలు వేయమని ఒకవైపు గొప్పలు చెప్పుకుంటూనే మరొకవైపు సామాన్య ప్రజలపై బారాలు పడేవిధంగా గ్యాస్ సిమెంట్ ధరల్ని పెంచిందని విమర్శించారు ప్రజలు బిజెపి కార్పొరేట్, పెట్టుబడి దారుల కొమ్ము కాసే విధానాలను అర్థం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్ మెరుగు వెంకటేశం మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్ నాయకులు కొండూరు సత్తయ్య శీలం ఇందిర, కర్నాటి మత్స్యరాని, బండమీద సుందరయ్య వడ్డమాని రవి వడ్డమాని మధు తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ సన్న బియ్యం దెబ్బకు దిగివస్తున్న సన్న బియ్యం రేటు



### ఉమ్మడి జిల్లాలో 29,28,549 మంది లబ్ధిదారులు..

రేషన్ కార్డు ఉన్న ఒక్కో లబ్ధిదారుడికి ప్రభుత్వం ఆరు కేజీల చొప్పున సన్న బియ్యం సరఫరా చేస్తోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మొత్తం 29,28,549 మంది లబ్ధిదారులు ఉండగా, ప్రతినెలా 17,869 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయనుంది. గతంలో దొడ్డు రకం బియ్యం పంపిణీ చేయడంతో వాటిని లబ్ధిదారులు రేషన్ డీలర్లకే అమ్ముకోవడంతో పెద్ద ఎత్తున రీ సైకిలింగ్ జరిగేవి. ప్రస్తుతం సన్న బియ్యం లబ్ధిదారులే వినియోగిస్తుండడంతో మార్కెట్ లో కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపడం లేదు.

పరకాల నియోజకవర్గం, (శుభోదయం న్యూస్ ):క్వింటాల్కు రూ.400 నుంచి రూ.600 వరకు తగ్గిన రేటుఇప్పటికే జిల్లాల్లో 80 శాతం సన్నబియ్యం పంపిణీ సన్న బియ్యం ధరలు దిగొస్తున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెల్లరేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తుండడంతో మార్కెట్లో బియ్యం ధరలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. గత నెల వరకు ఫైన్ క్వాలిటీ రైస్ ధరలు క్వింటాల్ రూ.6,500 నుంచి రూ.5,800 వరకు పలికాయి. ఇప్పుడు క్వింటాల్ కు రూ.5 వేల లోపే ధర పలుకుతోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సన్న రకం వరి సాగును ప్రోత్సహించింది. సన్న వడ్లకు క్వింటాల్కు రూ.500 బోనస్ ప్రకటించింది. దీంతో అటు ప్రభుత్వం, ఇటు మిల్లర్లు పోటీపడి సన్న వడ్లు కొనుగోలు చేశారు. సప్లై పెరగడంతో వ్యాపారులు సన్న బియ్యం ధరలు తగ్గించారు.

### తగ్గుముఖం పడుతున్న ధరలు..

గత బీఆర్ఎస్పాలనలో రేషన్ కార్డుదారులకు దొడ్డు బియ్యం పంపిణీ చేయడంతో వాటిని తినలేక పేదలు మార్కెట్ లో అమ్ముకొని సన్న బియ్యం కొనుగోలు చేసేవారు. దీంతో సన్న బియ్యం ధరలు విపరీతంగా పెరిగాయి. గత ఉగాది పర్వదినం నాడు కాంగ్రెస్ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. మరోవైపు పంపిణీ చేసిన సన్న బియ్యం సైతం నాణ్యతా ఉండడంతో ఎన్నడూలేని విధంగా లబ్ధిదారులు సన్న బియ్యం తీసుకునేందుకు రేషన్ షాపులకు ఎగబడ్డారు. ఇప్పటికే జిల్లాల్లో దాదాపు 80 శాతం వరకు పంపిణీ పూర్తయింది.

### తగ్గిన సన్న రకం బియ్యం..

ప్రస్తుతం సన్న బియ్యానికి డిమాండ్ తగ్గడంతో క్వింటాల్ కొత్త బియ్యాన్ని రూ.5 వేల నుంచి రూ.6 వేల దాకా అమ్మారు. బీపీటీ సోనా రూ.5,400, ఆర్ఎన్ఆర్ రూ.5,400, హెచ్ఎంటీ రూ.5,600, జైశ్రీరాం రూ.5,500 దాకా విక్రయించారు. పాత బియ్యాన్ని రూ.5,800 నుంచి రూ.6,500 దాకా అమ్ముకున్నారు. గత నెలతో పోలిస్తే ప్రస్తుతం మార్కెట్లో కొత్త బియ్యం రకాన్ని బట్టి రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు విక్రయిస్తున్నాయి. ఈ నెలలో క్వింటాల్కు రూ.400 నుంచి రూ.600 వరకు ధరలు తగ్గుముఖం పట్టాయి.

## సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహాత్మ జ్యోతిరావుపూలే : సిపిఎం



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): సమాజంలో పేరుకుపోయిన బ్రాహ్మణ ఆధిపత్య సమాజానికి వ్యతిరేకంగా అందరికీ సామాజిక సమానత్వం విద్య ఉండాలని తన జీవితాంతం కృషిచేసి గొప్ప మహనీయుడు మహాత్మ జ్యోతి రావు పూలే అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల కార్యదర్శి సిర్పంగి స్వామిఅన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల్లో పుట్టిన మహాత్మ జ్యోతి రావు పూలే అనేక అవమానాలను వివక్షతలను ఎదుర్కొని వాటిని రూపుమాపేందుకు తన జీవితాంతం కృషి చేశాడని గుర్తు చేశారు, ముఖ్యంగా మహిళల కు విద్య అందించాలని ఉద్దేశంతో తన ఇంటి నుండి విద్యను అందించేందుకు కృషిచేసి తన భార్య సావిత్రిబాయి పూలే మొదటి ఉపాధ్యాయురాలుగా తయారుచేసి సమాజంలో మహిళలకు విద్య అందించేందుకు ప్రత్యేకమైన కృషి చేశారని 1948 సంవత్సరంలో మొదటి పాఠశాలను మహారాష్ట్రలో ప్రారంభించి అనేకమంది మహిళలకు అట్టడుగు వర్గాల ప్రజలకు విద్యను అందించారని అదేవిధంగా సమాజంలో బాల్యవివాహాలను వ్యతిరేకిస్తూ వితంతువులకు వివాహం చేయాలని పోరాడి అనేకమంది వితంతువులకు స్వేచ్ఛ కల్పించిన గొప్ప మహనీయుడని ఆయన ఆశయ మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్ మెరుగు వెంకటేశం మండల కమిటీ సభ్యులు కబిడి సురేష్ నాయకులు కొండూరు సత్తయ్య, శీలం ఇందిర, కర్నాటి మత్యారాని, చేగురి నగేష్, బండమీది సుందరయ్య వడ్డెమాని రవి వడ్డెమాని మధు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఎమ్మెల్యే కుంభం



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను మరియు క్వార్టర్స్ ను స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికుల కోరిక మేరకు పోలీస్ స్టేషన్ ను అన్ని విధాలుగా మోడల్ స్టేషన్ గా తీర్చిదిద్దాలని కోరగా ఆధునికరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎస్సై వి యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు.

## సమానత్వం కోసం పోరాడిన గొప్ప మహనీయుడు జ్యోతి రావ్ పూలే

### -ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):అందరికీ చదువు సమాన అవకాశాలు కావాలని జీవితాంతం పోరాడిన గొప్ప మహనీయుడు జ్యోతి రావ్ పూలే అని భువనగిరి నియోజకవర్గ శాశనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిఅన్నారు.శుక్రవారం వలిగొండ మండల కేంద్రంలో సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి కార్యక్రమాన్ని సాయిని యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే మహిళల సమానత్వం కోసం విద్య కోసం బాల్య వివాహాల నిర్మూలన కోసం పోరాడారని వారి ఆశయాలు నేడు అందరం పాటించి వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్, సింగిల్ విండో చైర్మన్ సురకంటి వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్, మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మాఅనంతరెడ్డి,సామాజిక ప్రజాసంఘాల నాయకులు సిర్పంగి స్వామి,రాపోలు పవన్ కుమార్,శీలం స్వామి,పల్లెర్ల రాంచందర్, నానాచర్ల రమేష్,ఎగ్గె మల్లేశం, బత్తిని రవీందర్, రాఘవేందర్,కందుల అంజయ్య, సలిగంజి బిక్షపతి,పోలేపాక శంకర్,రాగీరు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి విద్యార్థులు మహాసభ ని జయప్రదం చేయండి

### ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి టిఎల్ రవి




మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):(నూగుర్ )వెంకటాపురం:-భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఐదో మహాసభలు ఖమ్మం జిల్లాలో ఈనెల 25 26 27న మూడు రోజులపాటు జరుగనున్నాయి శుక్రవారం రోజు వెంకటాపురం మండలం కేంద్రంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తోని గోడపత్రిక పోస్టర్ ఆవిష్కరణ ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి చేయడం జరిగింది వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసినట్లు ఈ ప్రభుత్వం చేస్తుంది జూనియర్ కాలేజ్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన అమలు చేయాలని అద్దె భవనాలు ఉన్నటువంటి సంక్షేమ హాస్టల్లో ప్రభుత్వ భవనాలుగా నిర్మించాలని ఖాళీగా ఉన్న టీచర్స్ లెక్చరర్స్ ఔట్సోర్సింగ్ పోస్టల్ అని పర్మినెంట్గా భర్తీ చేయాలని విద్యార్థులకు మంచినీటి సౌకర్యం ఫ్యాన్లు పుస్తకాలు సమయానికి రావడం లేదని ఇంకా అనేకమైన రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంగానికి అభివృద్ధి పరచాలని ఎటువంటి విద్యారంగానికి కేంద్ర ప్రభుత్వమే రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేని పరిస్థితి నెలకొంది కావున ఈ మహాసభలో మూడు రోజులపాటు ఈ విద్యారంగ సమస్యలపై చర్చించబోతున్నాము కావున భవిష్యత్ కర్తవ్యాలు తీసుకోబోతున్నాం విద్యార్థి విద్యార్థులు ఈ మహాసభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతంగా చేయాలని కోరుతూ అదేవిధంగా వెంకటాపురం మండల కేంద్రంలో జూనియర్ కళాశాల సొంత భవనం నియమించాలి ఇంటర్మీడియట్ విద్యార్థులకు లెచరర్స్ కూడా బోధ అందించేలాగా చేయాలని వారూ అన్నారు ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవితేజ, మండల కార్యదర్శి బంటు చరణ్, వరుణ్ తేజ్, నిఖిల్, రాజు తరితులు పాల్గొన్నారు

## యాలం నర్సింహరావు ను పరామర్శించి 20 వేల ఆర్థిక సాయం అందించిన మంత్రి సీతక్క



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):శుక్రవారం రోజు హన్మకొండ లో ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు మోట్లగూడెం గ్రామానికి చెందిన యాలం నర్సింహారావు మాక్స్ కేర్ హాస్పటల్ లో చికిత్స పొందుతుండగా వారిని పరామర్శించి తక్షణ సాయంగా 20 వేల ఆర్థిక సాయం అందించి డాక్టర్లను మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క

## మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం



హైదరాబాద్, శుభోదయం న్యూస్: చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లోని యాంటీ-డ్రగ్ కమిటీ మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్, తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరోతో కలిసి మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులుకు మరియు కళాశాల సిబ్బందికి మాదకద్రవ్య వినియోగం వల్ల కలిగే హానికరమైన ప్రభావాలను తెలియజేసారు. ఈ కార్యక్రమానికి శ్రీ పి. సీతారామ్, ఎస్.పి., తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో ప్రధాన అతిథిగా హాజరయ్యారు. ఇతర గౌరవనీయ అతిథుల్లో శ్రీ కే. సుబ్బారామిరెడ్డి మరియు శ్రీ హరిశ్ చంద్రరెడ్డి (డీఎస్పీలు), శ్రీనివాస్ (ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్) ఉన్నారు.శ్రీ సీతారాం ప్రసంగిస్తూ ఈ వయస్సు అనేది అవకాశాలతో నిండి ఉంటుంది కానీ అదే వయస్సు లోపలి ఆత్మవిశ్వాసంతో పాటు ఆసక్తుల పేరుతో తప్పుదారి పట్టే ప్రమాదం కూడా ఎక్కువ. డ్రగ్స్ ఒక మాయాజాలంలా ఉంటాయి %-% తొలిసారిగా తీసుకునే వ్యక్తికి మాయ మత్తు, కానీ తర్వాత జీవితం మొత్తం నాశనం చేసే తలంపు.నేను పోలీస్ అధికారిగా వృత్తిలో ఎన్నో కేసులు చూసాను. మంచి కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు, తల్లిదండ్రుల ఆశలతో చదువుతున్న యువతులు డ్రగ్స్ వలన బతుకు బతుకుగా మిగలలేదు. ఈ సంఘటనలు మీతో పంచుకోవడం బాధగా ఉన్నా, అవి మీకు స్పష్టత ఇస్తాయని ఆశిస్తున్నాను.ఇకపై మీలో ప్రతి ఒక్కరూ ఒక అవగాహన దూత గా మారాలని కోరుతున్నాను. మీ మిత్రులూ, కుటుంబ సభ్యులూ, మీ పరిసరాల వారు కూడా డ్రగ్స్ వలన ఏ ప్రమాదంలో పడకూడదనే దిశగా పనిచేయాలాని సూచించారు.కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి. వి. నరసింహులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, యాంటీ-డ్రగ్ కమిటీ మరియు ఎన్ ఎస్ ఎస్ బృందం చేసిన కృషిని ప్రశంసించారు. మాదకద్రవ్య వ్యసనం లేని, సురక్షితమైన విద్యా వాతావరణాన్ని అందించడంలో సంస్థ కట్టుబాటుగా ఉన్నదని తెలిపారు.ప్రొఫెసర్ బి. లింగారెడ్డి, డైరెక్టర్ - విద్యార్థుల అభివృద్ధి మరియు అభ్యుదయం విభాగం, ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరోకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని డా. ఎం. రాంచందర్, కన్వీనర్ - యాంటీ డ్రగ్ కమిటీ మరియు డా. బి. ఆర్. శ్రీధర్, ఎన్ ఎస్ ఎస్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ సమర్థంగా సమన్వయం చేశారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

### మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



రామగుండం మండలం రిపోర్టర్ - తిరుపతి, (శుభోదయం న్యూస్) బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, సామాజిక తత్వవేత్త మరియు నవయుగ వైతాళికుడు శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే గారి జయంతి వేడుకలు రామగుండంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘనంగా నివాళు లర్పించడమే కాక, ఆయన స్ఫూర్తిదాయక సేవలను గుర్తుచేసుకుంటూ ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్యఅతిథిగా హాజరై, మహాత్మా పూలే సిద్ధాంతాలు, సమానత్వం కోసం ఆయన పోరాటాన్ని వివరించారు. సమాజంలోని అంతరాలను తొలగించి విద్య, స్త్రీశిక్షణ, మరియు సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి అనంతమైనదని తెలిపారు. పూలే గారి సేవలను భావితరాలకు చాటిచెప్పే విధంగా, కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, యువత, సంఘసభ్యులు కూడా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, సమానత్వ సమాజ నిర్మాణం పట్ల తమ



కట్టుబాటును వ్యక్తం చేశారు.మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఘన నివాళి రామగుండం కార్పొరేషన్ పరిధిలోని విగ్రహానికి పూలమాల వేసి, మహాత్ముని సేవలను స్మరించుకున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ప్లీనరీ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంభం



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):ఈనెల 21న సికింద్రాబాద్ లో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ఉద్యమకారుల ఫోరం ప్లీనరీ పోస్టర్ ను స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయనకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, ఉద్యమకారుల ఫోరం గౌరవ సలహాదారులు బత్తిని సహదేవ్,ఉద్యమ కళాకారుల ఫోరం అధ్యక్షుడు మల్లంవెంకటేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రవీందర్ గౌడ్, కార్యదర్శి కదిరేని స్వామి, ఏక్కల దేవి శ్రీనివాస్, ఉద్యమకారుల ఫోరం మండల మహిళా అధ్యక్షురాలు ఐటిపాముల పుష్ప, కన్నె కంటి శ్రీనివాసచారి, కొండూరు సత్తయ్య, ఎదురు గట్ల చిన్నయాదగిరి, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న దారిని తొలగించిన సబ్ కలెక్టర్



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలో మంజీర సరిహద్దు ప్రాంతంలో రాత్రి పగలు తేడా లేకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమంగా ట్రాక్టర్ లతో ఇసుకను తరలిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.గురువారం రోజు బీర్కూర్ మండల మరియు డోంగ్లి మండల పరిధిలో కుర్లా శివారులో రెండు ట్రాక్టర్ల లో అక్రమంగా ఇసుక నింపుతుండగా గమనించిన పోలీస్ రెవెన్యూ అధికారులు పట్టుకొనే ప్రయత్నం లో ట్రాక్టర్లు పారిపోయాయి.డోంగ్లి, బీర్కూర్ మండలాల తాసిల్దార్, సబ్ ఇన్స్పెక్టర్, రెవెన్యూ సిబ్బంది లు సబ్ కలెక్టర్ సమక్షంలో రాత్రి పగలు తేడా లేకుండా నింపుతున్న ఇసుక బాట ను తొలగించిన అధికారులు.సబ్ కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్రానిది

### బీజేపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్



ఉమ్మడి జిల్లా బ్యూరో చీఫ్ (శుభోదయం న్యూస్): భారతీయ జనతా పార్టీ గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలో రాపల్లి,నరసింగపూర్ గ్రామాలలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని రాపల్లి గ్రామంలో బిజెపి జెండా ఆవిష్కరణ చేసి సీనియర్ నాయకుల దగ్గరికి వెళ్లి కలిసి గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గతంలో పనిచేసిన సీనియర్ కార్యకర్తల సేవలను గుర్తించి సన్మానించారు అదేవిధంగా రేషన్ షాపు వద్దకు వెళ్లి పర్యవేక్షించారు రేషన్ బియ్యం ప్రతి వ్యక్తికి ఐదు కిలోలు కేంద్ర ప్రభుత్వము ఇస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్టు వ్యవహరిస్తుందని దీన్ని ఖండిస్తున్నామన్నారు గంగా ఈ విషయమై హాజీపూర్ తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి గత నెలలో కేంద్ర ప్రభుత్వం వాటా రాష్ట్ర ప్రభుత్వం వాటా రసీదులో ముద్రణ చేశారని అది ఇప్పుడు కేవలం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్టు తప్పుడు ప్రచారం చేస్తూ ప్రసీది ఇస్తున్నారని దీనిని వెంటనే పునర్ సమీక్షించి కేంద్ర ప్రభుత్వం వాటా రసీదులో నమోదు చేయాలని కోరగా ఎమ్మార్వో సానుకూలంగా స్పందించి పై ఆఫీసర్లతో మాట్లాడతానని అన్నారు.ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా ఉచిత రేషన్ ఇస్తుంటే కాంగ్రెస్ నాయకులు వాళ్ళ ఫోటోలు పెట్టుకుని ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి డబ్బాలు కొట్టుకుంటున్నారని అన్నారు రేషన్ కార్డు పై నరేంద్ర మోడీ ఫోటో ఖచ్చితంగా పెట్టాలని డిమాండ్ చేశారు అదేవిధంగా హాజీపూర్ మండలంలో ఎల్లంపల్లి ముంపు బాధితులకు రావలసిన నష్టపరిహారం ఇంకా పూర్తిస్థాయిలో రాలేదని వెంటనే ఎన్నికల్లో ఎల్లంపల్లి ముంపు బాధితులకు 100 రోజుల్లో నష్టపరిహారం అందజేస్తామని చెప్పిన హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో బిజెపి పార్టీ హాజీపూర్ మండల ప్రజల పక్షాన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గడ్డం స్వామి రెడ్డి,బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎనగందుల కృష్ణమూర్తి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు మాధవరపు వెంకటరమణ రావు, బిజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొలిశెట్టి అశ్విన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు రాయలి మల్లేష్, కోటే ప్రశాంత్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు మడిపల్లి సత్యనారాయణ, మండల నాయకులు ఉట్నూరి రాజనర్సు, మారు వెంకట్ రెడ్డి, హనుమండ్ల శ్రీనివాస్ ,బొడ్డు తిరుపతి ,ఐలవేణి సతీష్ ,మహిళా మోర్చా అధ్యక్షురాలు బొలిశెట్టి విజయ లలిత, కార్యకర్తలు కొత్తపెల్లి లచ్చయ్య, రామగిరి ఐలయ్య, గాడి పెల్లి సురేందర్ ఉట్నూరి బాపు, చిన్న తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

### రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో



గోదావరిఖని టౌన్ రిపోర్టర్ - సురేష్, (శుభోదయం న్యూస్) మహాత్మ జ్యోతిరావు పూలే గారి 199వ జయంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో గోదావరిఖని మార్కండేయ కాలనీ ప్రధాన రహదారి పైన చౌరస్తాలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాల వేసి వారి కృషి చేసిన బడుగు బలహీన వర్గాల ఐక్యత, విద్యా వ్యవస్థ మార్పుల గొప్పతనాన్ని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు గోపు ఐలయ్య యాదవ్, పెంటరాజేష్,కుమ్మరి శ్రీనివాస్, హర్షన్ పల్లి శ్రీనివాస్, అచ్చ వేణు,నూతి తిరుపతి, మెతుకు దేవరాజ్,మాదే అంజలి, సంధ్యారెడ్డి ,గుర్రం పద్మ,తోకలరమేష్,నాముతాబాద్ కిరణ్ జీ, సట్టు శ్రీనివాస్, కోడి రామకృష్ణ,కోర్రి ఓదెలు,బుర్రి వెంకటేష్, కొమురయ్య,రామ రాజు,బి చంద్రమౌళి,అవునూరి వెంకటేష్, బచ్చులా రాములు,సర్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమీషనర్





బెల్లంపల్లి టౌన్, ఏప్రిల్ 11 ఉమ్మడి జిల్లా బ్యూరో చీఫ్ (శుభోదయం న్యూస్): రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఈరోజు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలు పరిశీలించి, సిబ్బంది తో మాట్లాడడం జరిగింది. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు వస్తాయి అని రిసెప్షన్ కానిస్టేబుల్ ని అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులపై తక్షణమే స్పందించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్ ఐ మరియు సిబ్బంది కి తగు సూచించారు.సీపీ అంబర్ కిషోర్ ఝా,డీసీపీ మంచిర్యాల ఏ భాస్కర్ , ఏసీపీ బెల్లంపల్లి రవి కుమార్, బెల్లంపల్లి రూరల్ సీఐ ఆఫ్జలుద్దీన్, తాండూర్ మండల సీఐ కుమారస్వామి, బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ ఐ మహేందర్ పాల్గోన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి ఘనంగా నిర్వహించిన వివిధ పార్టీ నాయకులు..

ముఖ్యఅతిథిగా పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్..



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్ ), ఏప్రిల్ 11: మహాత్మా జ్యోతిరావ్ పూలే 198 వ జయంతి సందర్భంగా బోయిన్ పల్లి చౌరస్తా లో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మహాత్మా జ్యోతిరావ్ పూలే ఓ సంఘసంస్కర్త, విద్యావేత్త అని బడుగుల జీవితాలలో వెలుగులు నింపడానికి, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన యోధుడని ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. దాదాపు 200 సంవత్సరాల క్రితమే ఆనాడు సమాజంలో ఉన్న అనేక వివక్షలపై, మూఢ ఆచారాలపై పోరాడారు. విద్యతోనే సమాజం మారుతుందని బలంగా నమ్మి ప్రతి ఒక్కరికి విద్యను అందించడానికి అనేక పాఠశాలలు ఏర్పాటు చేశారని అన్నారు. దేశంలో మొట్టమొదటి బాలికల పాఠశాల ఏర్పాటు చేసిన ఘనత కూడా పూలే దంపతులకే దక్కుతుందని అన్నారు. ఆయన సమాజంలో పేరుకు పోయిన కులవివక్ష, అంటరానితనం, మహిళల పట్ల వివక్ష, సతీసహగమనం లాంటి వాటిపై పోరాడారు. ఆయన చేసిన పోరాటాలతో స్ఫూర్తి పొందిన డా. బిఆర్ అంబేద్కర్ గారు ఆయననే తనగురువుగా ప్రకటించుకున్నారని ఎమ్మెల్యే అన్నారు.ఈనాడు తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పూలే బాటలో నడుస్తూ ఆయన ఆశయసాధన కోసం కృషి చేస్తుందని అన్నారు. అందులో భాగంగానే రేవంత్ రెడ్డి సర్కారు కులగణన మరియు ఎస్సీ వర్గీకరణ లాంటి చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా కంటోన్మెంట్ కు చెందిన అనేక మంది నాయకులతో పాటు స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొని మహాత్మా జ్యోతిరావ్ పూలేకు నివాళులు అర్పించారు.

## : అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి
## అన్నదానాలు పుణ్యకార్యాలు
## మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు



కోదాడ, ఏప్రిల్ 11 (శుభోదయం న్యూస్): అయ్యప్ప స్వామి ఆశీస్సులు కోదాడ నియోజకవర్గం ప్రాంత ప్రజలపై ఉండాలని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డు నందు గల అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి జన్మదిన సందర్భంగా శ్రీ మణికంఠ భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు ,అన్నదాన కార్యక్రమం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అన్నదానాలు పుణ్యకార్యాలని ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టి ఆకలి తీర్చడం ఎంతో సంతృప్తిని కలిగిస్తుంది అన్నారు. అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రీ మణికంఠ భక్త బృందం చేస్తున్న ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం అన్నివేళలా ఉంటుందన్నారు. అనంతరం అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి 1200 మంది భక్తులు అన్నదానాన్ని స్వీకరించి ఆనందింపజేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు, దేవాలయ కార్యదర్శి చల్లా రామ్మూర్తి, ఉపాధ్యక్షులు బోలిశెట్టి కృష్ణయ్య, సహాయ కార్యదర్శి సురభి నరసయ్య, మణికంఠ భక్త బృందం సభ్యులు రావెళ్ల కృష్ణారావు చౌదరి, తూముల శివప్రసాద్ గురుస్వామి ఈదులాపురం శ్రీను గురు స్వామి, తమ్మన వెంకట నాగ అవతారం, గడ్డం శ్రీనివాస్ రెడ్డి గజ్జి సోమేశ్వరరావు, ఓరుగంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మోడీ సర్కారు ఇస్తున్న సన్న బియ్యం ఎఫెక్ట్ దిగొస్తున్న సన్న బియ్యం రేట్లు



మంచిర్యాల జిల్లా, ఏప్రిల్ 11 ఉమ్మడి జిల్లా బ్యూరో చీఫ్ (శుభోదయం న్యూస్): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రానికి ఇస్తున్నటువంటి సన్నబియ్యాన్ని ప్రజలందరూ తీసుకోవడం మూలంగా మంచిర్యాల జిల్లా ప్రజలు కిరాణా దుకాణాల వద్ద బియ్యాన్ని కొనడం తగ్గించారని, ఇదంతా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇస్తున్నటువంటి గొప్ప పథకం అని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నగునూరు వెంకటేశ్వర్ గౌడ్ తెలియజేశారు.క్వింటాల్కు రూ.400 నుంచి రూ.600 వరకు తగ్గిన రేటుఇప్పటికే జిల్లాల్లో 80 శాతం సన్నబియ్యం పంపిణీ సన్న బియ్యం ధరలు దిగొస్తున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెల్లరేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తుండడంతో మార్కెట్లో బియ్యం ధరలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. గత నెల వరకు ఫైన్ క్వాలిటీ రైస్ ధరలు క్వింటాల్ రూ.6,500 నుంచి రూ.5,800 వరకు పలికాయి. ఇప్పుడు క్వింటాల్ కు రూ.5 వేల లోపే ధర పలుకుతోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సన్న రకం వరి సాగును ప్రోత్సహించింది. సన్న వడ్లకు క్వింటాల్కు రూ.500 బోనస్ ప్రకటించింది. దీంతో అటు ప్రభుత్వం, ఇటు మిల్లర్లు పోటీపడి సన్న వడ్లు కొనుగోలు చేశారు. సప్లై పెరగడంతో వ్యాపారులు సన్న బియ్యం ధరలు తగ్గించారు.

### తగ్గుముఖం పడుతున్న ధరలు..

గత బీఆర్ఎస్పాలనలో రేషన్ కార్డుదారులకు దొడ్డు బియ్యం పంపిణీ చేయడంతో వాటిని తినలేక పేదలు మార్కెట్ లో అమ్ముకొని సన్న బియ్యం కొనుగోలు చేసేవారు. దీంతో సన్న బియ్యం ధరలు విపరీతంగా పెరిగాయి. గత ఉగాది పర్వదినం నాడు కాంగ్రెస్ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. మరోవైపు పంపిణీ చేసిన సన్న బియ్యం సైతం నాణ్యతా ఉండడంతో ఎన్నడూలేని విధంగా లబ్ధిదారులు సన్న బియ్యం తీసుకునేందుకు రేషన్ షాపులకు ఎగబడ్డారు. ఇప్పటికే జిల్లాల్లో దాదాపు 80 శాతం వరకు పంపిణీ పూర్తయింది.

### ఉమ్మడి జిల్లాలో 29,28,549 మంది లబ్ధిదారులు.

.తగ్గిన సన్న రకం బియ్యం..ప్రస్తుతం సన్న బియ్యానికి డిమాండ్ తగ్గడంతో క్వింటాల్ కొత్త బియ్యాన్ని రూ.5 వేల నుంచి రూ.6 వేల దాకా అమ్మారు. బీపీటీ సోనా రూ.5,400, ఆర్ఎన్ఆర్ రూ.5,400, హెచ్ఎంటీ రూ.5,600, జైశ్రీరాం రూ.5,500 దాకా విక్రయించారు. పాత బియ్యాన్ని రూ.5,800 నుంచి రూ.6,500 దాకా అమ్ముకున్నారు. గత నెలతో పోలిస్తే ప్రస్తుతం మార్కెట్లో కొత్త బియ్యం రకాన్ని బట్టి రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు విక్రయిస్తున్నాయి. ఈ నెలలో క్వింటాల్కు రూ.400 నుంచి రూ.600 వరకు ధరలు తగ్గుముఖం పట్టాయి.

## కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి.

కోదాడ, ఏప్రిల్ 11 (శుభోదయం న్యూస్): కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా చింతకుంట్ల



లక్ష్మీనారాయణ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వరరావు అధ్యక్షుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి తో పాటు కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఉపాధ్యక్షుడిగా ఉయ్యాల నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా రామిశెట్టి రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీ ఎండి నయీమ్, లైబ్రరీ సెక్రటరీ, షేక్ కరీముల్లా, ట్రెజరర్ కోడూరి వెంకటేశ్వరరావు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ బండారు రమేష్ బాబు, లేడీ రిప్రజెంటివ్ ధనలక్ష్మి, ఈసీ మెంబర్లు ఎన్ కృష్ణమూర్తి, వెంకటాచలం, ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు, హుస్సేన్, నవీన్ కుమార్, కే మురళి లతో ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించి ధ్రువపత్రాలను అందజేశారు. అనంతరం నూతన వర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ పలువురు శాలువా పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కేఎల్ఎన్ ప్రసాద్, మాజీ అధ్యక్షులు ఎస్ ఆర్ కె మూర్తి, సుధాకర్ రెడ్డి, నాలం రాజన్న, కందుల కోటేశ్వరరావు, షేక్ బషీర్, వంటి పులి వెంకటేష్, గట్ల నరసింహారావు, రామిరెడ్డి,గాలి శ్రీనివాస్ నాయుడు, ఈదుల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ లో ఘనంగా అయ్యప్ప స్వామి జన్మ దిన వేడుకలు



కోదాడ, ఏప్రిల్ 11 (శుభోదయం న్యూస్):అయ్యప్ప స్వామి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోదాడ పట్టణంలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో శుక్రవారం వేడుకలు ఘనంగా జరిపారు.పట్టణంలో వివిధ ప్రాంతాల్లో తెల్లవారుజాము నుండి అయ్యప్ప స్వామికి తొమ్మిది రకాల అభిషేకాలు, గణపతి, సుదర్శన హెూమాలు, పూర్ణాహుతి, మహా రుద్రాభిషేకం వంటి పూజా కార్యక్రమాలు గురుస్వాములు కన్నుల పండువగ నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాదిగా తరలి వచ్చిన అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి కోదాడ అధ్యక్షులు వంగవీటి నాగరాజు, స్వామి పుల్లయ్య, బత్తిని కృష్ణ, చంద్రశేఖర్, వెంకటేష్, సత్యనారాయణ, జగనీ ప్రసాద్, మడత రవి, ఎర్నేని బాబు, పైడిమర్రి సత్తిబాబు, గుల్లపల్లి సురేష్, రమేష్, బొలిశెట్టి కృష్ణయ్య, ముంద్రా రంగారావు అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ శ్రీ జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన....

టిఆర్ఎస్ (డి)పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్

గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్) : దివంగత మహాత్మ శ్రీ జ్యోతిరావు పూలే




198వ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని పార్టీ కార్యాలయంలో మహాత్మ శ్రీ జ్యోతి రావు పూలే చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సమితి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్, యూత్ స్టేట్ సెక్రటరీ జనరల్ ఈదునూరి నర్సింగ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సంఘ సంస్కర్తగా సామాజిక తత్వవేత్తగా సమ సమాజ స్థాపనకై అహర్నిశలు కృషి చేస్తూ కుల వర్ణ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన దిశాలి. మహాత్మ శ్రీ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆ మహాత్ముడిని స్మరించుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు.భారతదేశంలో బడుగు బలహీన వర్గాల పురోగమన చరిత్ర జ్యోతిరావు చరిత్రతో ముడిపడి ఉందని అన్నారు. మహిళలకు దళిత బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం అందించాలని పరితపించడమే కాకుండా ఉద్యమించిన మహెూన్నతమైన వ్యక్తి జ్యోతిరావు పూలే గారని అన్నారు. జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో తెలంగాణ రక్షణ సమితి డెమోక్రటిక్ పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు తోడేటి స్వరూప. రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు నీలం బిక్షపతి, ఎస్సీ సెల్ అధ్యక్షులు శనివారపు శివకృష్ణ, వరి కొప్పుల సంపత్, బాలసాని కొమురయ్య గౌడ్, సంతోష్ సరోజన, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు



అనంతగిరి, ఏప్రిల్ 11 (శుభోదయం న్యూస్): మండల కేంద్రంలోని హనుమంతుడి కొండపై వెలిసిన శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలను ఆలయ కమిటీ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి అభిషేకం చేశారు.అనంతరం అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి అధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు అర్వపల్లి సత్యనారాయణ గురుస్వామి దాతగా నిలిచి అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్



చైర్మన్ కొండపల్లి వాసు,పందిరి వీరయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,బుర్ర పుల్లారెడ్డి, బాబు నాయక్,దేగ కొండయ్య,ముత్తినేని కోటేశ్వరరావు,జగిని ప్రసాద్,చాకిరాల నరసింహారావు,కక్కిరేణి రామారావు,ప్రభాకర్, పొనుగోటి కనకయ్య,పాలిక నరసింహారావు,గాధం శ్రీను,దండు రమేష్,తదితరులు పాల్గొన్నారు.

శుభోదయం
శనివారం -12-ఏప్రిల్-2025

## : సిసి రోడ్ పనులకు శంకుస్థాపన



అనంతగిరి ఏప్రిల్ 11 (శుభోదయం న్యూస్): మండలంలోని అజ్మీర తండ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 5 లక్షల రూపాయల నిధులతో శుక్రవారం నూతన సీసీ రోడ్ పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి నాయకులతో పాటు కలిసి భూమి పూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా ముందుకు వెళుతుందని అన్నారు.మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పదవతి రెడ్డి సహకారంతో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బుర్ర పుల్లారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్,మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరావు,ఖానాపురం గ్రామ శాఖ అధ్యక్షులు కనగాల వీరయ్య,మాజీ ఎంపిటిసి గింజుపల్లి రమేష్,గ్రామ కార్యదర్శి అక్షయ,కాంగ్రెస్ నాయకులు అజ్మీరా సాగర్,కాంతారావు,మాజీ వార్డ్ మెంబర్ రమేష్,గాదె వెంకన్నకాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరిన మహిళా కాంగ్రెస్ నేత సమ్మెట స్వప్న



రామగుండం మండలం రిపోర్టర్ – తిరుపతి, (శుభోదయం న్యూస్) గోదావరిఖని పట్టణంలో 31 డివిజన్ నుండి టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి 20 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గోదావరిఖని పట్టణ మాజీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సమ్మెట స్వప్న,గత శాసనసభ ఎన్నికల సమయంలో కొన్ని అనివార్య కారణాల వలన ఇతర రాజకీయ పార్టీలోకి వెళ్లిన విషయం తెలిసిందే. కాలచక్రం తిరిగి ఆమెను తన మాతృపార్టీ అయిన కాంగ్రెస్ గూటికి తీసుకువచ్చింది.ఈ రోజు ఆమె రామగుండం శాసనసభ్యులు ఎం. ఏస్. రాజ్ ఠాకూర్ నేతృత్వంలో, గౌరవనీయ నేతల సమక్షంలో అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆమె చేరికతో రామగుండం నియోజకవర్గంలో మహిళా విభాగం మరింత బలోపేతం కానుంది.ఈ సందర్భంగా స్వప్న గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీనే నా అసలైన కుటుంబం. పార్టీలోకి తిరిగి రావడం ఆనందంగా ఉంది. రాబోయే రోజుల్లో పార్టీ విజయానికి నా వంతు కృషి చేస్తాను, అని చెప్పారు. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, సమ్మెట స్వప్న గారు మళ్ళీ కాంగ్రెస్ గూటికి చేరడం ఆనందదాయకం. ఆమె అనుభవం, ప్రజలపై ఉన్న నమ్మకంతో పార్టీకి మరింత బలమవుతుంది, అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి పలువురు నాయకులు, కార్యకర్తలు హాజరై స్వప్న గారికి స్వాగతం పలికారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే 199 జయంతి వేడుకలు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా




నంద్యాల రిపోర్టర్ /మోహన్ (శుభోదయం న్యూస్ ): శుక్రవారం నంద్యాల పట్టణం పద్మావతి నగర్ సమీపంలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే కుల, మత వర్గ విభేదాలు లేకుండా అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడిన మహనీయ వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అని కొనియాడారు. 1848లో ఆడపిల్లల విద్యాభ్యాసం కోసం ఆయన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి పాఠశాలను ప్రారంభించారు. ఆడపిల్లలకు మంచి చదువు అందిస్తే తన కోసమే కాదు తన కుటుంబ సభ్యులందరినీ విద్యావంతులను చేసే బాధ్యత తీసుకుంటుందనే ఉద్దేశంతోనే ఆనాడే ఆడపిల్లల కోసం ప్రత్యేక పాఠశాలను ప్రారంభించారు. మహాత్మ జ్యోతిబాపూలే ఆయన సతీమణితో కలిసి మహిళా విద్యా వ్యవస్థకు పునాదివేసారన్నారు. ఆడపిల్లల చదువుకు శ్రీకారం చుట్టి అనేక గ్రంథాలు రచించారని ఆ పుస్తకాలన్నీ విద్యార్థులు అభ్యసిస్తే మరిన్ని విషయాలు తెలుసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు రమణయ్య గౌడ్, శ్రీనివాసులు, పులి కొండన్న, గుర్రప్ప, పృథ్వీరాజ్ యాదవ్, గురం లక్ష్మి, విజయ గౌరీ, జిల్లెల్ల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## పండ్లు తోటలు సాగు చేయండి. ఆర్థికంగా అభివృద్ధి చెందండి. తుగ్గలి ఏపీవో హేమ సుందర్....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): గ్రామీణ ప్రాంతాలలోని వ్యవసాయ బోరుబావులు రైతులు పండ్ల తోట సాగుచేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఏపీవో హేమ సుందర్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో బోరుబావులు ఉన్న రైతులు తమ పొలాల్లో పండ్ల మొక్కలు సాగు చేసుకునేందుకు ముందుకు వస్తే అలాంటి రైతులకు 100 శాతం రాయితీ ను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. అందువల్ల అవకాశాన్ని రైతులు చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతము గ్రామాలలో వ్యవసాయ కూలీలకు పనులు లేవని, అందువల్ల వారు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లకుండా స్థానికంగా వారు ఉండే గ్రామాలలోనే ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే వ్యవసాయ భూములు క్రమక్షాయం చెందకుండా ఉండేందుకు వారి పొలాల్లో ఫారం పండు త్రవ్వెందుకు ప్రభుత్వమే ఖర్చు బరాయిస్తుందన్నారు. అందువల్ల కూలీలు, రైతులు ఉపాధి హామీ పథకమును సద్వినిగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు రాజశేఖర్, రామకృష్ణ ,చిన్న అంజనేయ, చంద్రశేఖర్, పరిదప్ప, జయరాముడు తదితరులు పాల్గొన్నారు..

## సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలని ఆందోళనలు....

### ఎంపీపీ గౌరవ సలహాదారుడు శభాష్ పురం హనుమంతు....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): ఎన్నికల సమయంలో కూటమి పార్టీలు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేసేందుకు ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని వైయస్సార్సీపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తెలిపారని ఎంపీపీ గౌరవ సలహాదారులు శభాష్ పురం హనుమంతు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మతో కలిసి వైయస్ జగన్మోహన్ రెడ్డిని విజయవాడలో గురువారం కలవడం జరిగిందన్నారు. దీంతో పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటానని వైయస్ జగన్మోహన్ రెడ్డి తమకు భరోసా ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతము కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని త్వరలో ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని వైఎస్ జగన్మోహన్ రెడ్డి తమకు తెలిపారు అన్నారు .అందువల్ల ఈ కార్యక్రమాలను చేపట్టేందుకు సిద్ధమవుతామని తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యేలు ఎస్వీ మోహన్ రెడ్డి, శ్రీదేవమ్మ లను కలిసిన వైసిపి నేత తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాదవ్ (శుభోదయం న్యూస్ ): మండల కేంద్రమైన తుగ్గలికి చెందిన మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి తనయుడు, వై ఎస్ ఆర్ సి పి రైతు విభాగపు రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం వైసీపీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి ను, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ లను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువా పూలమాలతో సత్కరించారు. గత వారం రోజుల క్రితం



తుగ్గలి శ్రీనివాస్ రెడ్డిని వైసిపి రైతు విభాగపు రాష్ట్ర కార్యదర్శిగా నియమించడంతో ఆయన వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తనకు వైసిపి రైతు విభాగపు రాష్ట్ర కార్యదర్శి పదవి ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, పదవి రావడానికి సహకరించిన ఎస్వీ మోహన్ రెడ్డి ,శ్రీదేవమ్మ లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. పత్తికొండ నియోజకవర్గం లో పార్టీ అభివృద్ధి కోసం తన వంతు సాయి శక్తుల కృషిచేసి 2029 ఎన్నికలలో వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ బాషా, వైసిపి నాయకులు పెండేకల్ భాస్కర్ రెడ్డి, టిఎండి హుసేని, రామచంద్రారెడ్డి, రాతన మోహన్ రెడ్డి, ఉప్పర్లపల్లి సురేంద్రనాథ్ రెడ్డి, జొన్నగిరి రఘు తదితరులు పాల్గొన్నారు.

## రేపు అమీనాబాద్ లో అభయాంజనేయ స్వామి రథోత్సవ వేడుకలు...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండల పరిధిలోనే అమ్మినాబాద్ గ్రామంలో ఆదివారం రోజున అభయాంజనేయ స్వామి రథోత్సవ వేడుకలు జరుగునున్నాయి. గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో ఉదయం నుండి పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. సాయంత్రం 4.30 గంటలకు రథోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు .ఇప్పటికే ఆలయ నిర్వాహకులు రథోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను చేయడంలో నిమగ్నమయ్యారు. అలాగే సర్పంచ్ బైరపు విజయలక్ష్మి, సర్పంచ్ గౌరవ సలహాదారుడు మధుబాబు, సెక్రటరీ గోపాల్ లు గ్రామంలో త్రాగునీటి సమస్య పారిశుద్ధ సమస్య, వీధిలైట్ల సమస్య తలెత్తుకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.

## పిడుగురాళ్ల విద్యార్థిని ఆత్మహత్య

పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ శీనివాసరావు (శుభోదయం న్యూస్): పిడుగురాళ్లకి చెందిన 19ఏళ్ల యువతి స్వర్ణ కుమారి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలు భీమవరం ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మెదటి సంవత్సరం చదువుతోంది. ఆమె మృతి అనుమానాస్పదంగా ఉందని సహచర విద్యార్థినులు తెలిపారు. తన స్నేహితులు పిక్నిక్ వెళ్లే సమయంలో తనకు కాలు బాలేదని ఆగిపోయింది. వారు తిరిగి వచ్చే సమయానికి రూమ్ లోనే ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

## దిగజారి పోతున్న భూగర్భ జలాలు ఎండుతున్న పంట తోటలు రైతుకు దక్కని మద్దతు ధర

### వెలుగొండ ప్రాజెక్టు కోసం రైతుల ఎదురు చూపులు

### రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్



యర్రగొండపాలెం, నియోజకవర్గ ఇంచార్జి – కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్): దిగజారి పోతున్న భూగర్భ జలాలు, ఎండుతున్న పంట తోటలు, రైతులకు దక్కని మద్దతు ధర, వెలుగొండ ప్రాజెక్టు కోసం రైతులు ఎదురుచూస్తున్నారని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ అన్నారు. యర్రగొండపాలెం మండలంలోని వీరాయిపాలెం, సాయిబాబా నగర్ తదితర గ్రామాలలో రైతులు యొక్క పరిస్థితిని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రతినిధి వర్గం పరిశీలించారు. రైతుల యొక్క పరిస్థితి వారు పండించే పంటలు, భూగర్భ జలాలు ఎంత లోతుకు పడిపోయాయి, భూగర్భ జలాలను పంటలకు ఎలా అందిస్తున్నారు, ఒక్కొక్క రైతు ఎన్ని బోర్లు వేశారు, వాటిల్లో ఎన్ని బోర్లు పనిచేస్తున్నాయి. పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని రైతు సంఘం ప్రతినిధి వర్గం ఈ గ్రామాలలో ఉన్న రైతులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపి ప్రసాద్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కరువు చాలా తీవ్రంగా ఉందన్నారు. ఈ ప్రాంతంలో గతంలో రైతులు నిమ్మ, బొప్పాయి, బత్తాయి, అరటి, దానిమ్మ తదితర పంటలు సాగు చేశారన్నారు. కొందరు రైతులు ఈ కరువు పరిస్థితులను అధిగమించడానికి పదుల సంఖ్యలో బోరుబావులు తవ్వించారన్నారు. కొందరు రైతులు తెనాలి, అద్దంకి, పర్చూరు తదితర ప్రాంతాల్లో ఉన్న భూమిని అమ్ముకుని, యర్రగొండపాలెం ప్రాంతంలో భూములను కొనుక్కొని సాగు చేస్తున్నారు. ఈ ప్రాంత రైతులు చాలా దయనీయమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. కొందరు మళ్లీ ఈ ప్రాంతంలో ఉన్న భూములను



అమ్ముకొని వాళ్ళ సొంత ప్రాంతాలకు వెళ్లిపోయారు. రైతులు ఈ ప్రాంతంలో భూములు కొని బోరు బావిలు తవ్వించినప్పుడు 200 అడుగులలో నీళ్లు పడ్డాయి. ప్రస్తుతం 1000 నుంచి 1200 అడుగులు తొవ్విన నీళ్లు పడటం లేదు. ఒక్కొక రైతు ఐదు నుంచి పది బోర్లు దాకా తవ్వించారన్నారు. ప్రతి సంవత్సరం వేసవి కాలం వచ్చే సమయానికి ఈ ప్రాంత రైతులకు ఒక యజ్ఞం లాగా మారుతుందన్నారు. సమీప ప్రాంత గ్రామాల నుంచి రెండు కిలోమీటర్ల మేర పైపులు పరుచుకొని నీళ్ళు కొనుక్కొని మొక్కలను బతికిస్తున్నారు. ఈ ప్రాంతంలో రైతుల పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఈ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించలేదని ఆయన విమర్శించారు. ఒకవేళ కరువు మండలంగా ప్రకటించిన ప్రభుత్వం నుంచి ఎటువంటి పథకాలు అందటం లేదన్నారు. ఏ పంట వేసిన సరైన మద్దతు ధర లేక రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా రాక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. మందుకొట్టుటకు కూలీల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని అన్నారు. కౌలు చేసుకునే రైతుల పరిస్థితి ఇంకా దయనీయంగా ఉందన్నారు. ప్రభుత్వం ఈ మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించి, రైతులకు నీటి రవాణా ఖర్చును ప్రభుత్వం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో రైతులు పండించిన పంటలు సుదూర ప్రాంతాలకు వెళ్లడానికి రవాణా ఖర్చుల్లో ప్రభుత్వం సగభాగం భరించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల స్థాయిలో నియోజకవర్గ స్థాయిలో రైతుల సమస్యలు పరిష్కరించడానికి అధికారులతో సమావేశాలేసి రైతుల ఇబ్బందులను తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో రైతులు వేసుకున్న పంటలు బతకాలంటే పులసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కావాలని ఆయన తెలిపారు. 1996లో చంద్రబాబు నాయుడు ఆనాడు వెలుగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఈ ప్రాజెక్టు ముందుకుపోయిన పాపాన పోలేదన్నారు. ఇప్పుడు కూడా వెలుగొండ ప్రాజెక్టుకు నమాత్రంగా నిధులు ఇస్తే ఎలా పూర్తవుతుందని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు ఇటీవల మార్కాపురం వచ్చిన సందర్భంలో ఈ ప్రాజెక్టు త్వరలోనే పూర్తి చేస్తామని చెప్పారు. ఇంకా ఎంతకాలం ప్రాజెక్టు కోసం వేచి ఉండాలని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాంతంలోని ప్రజల దాహత్తిని తీర్చడానికి తక్షణమే వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి త్రాగు, సాగునీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు టీసీఎచ్ చెన్నయ్య, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు బాణాల రామయ్య, మన్నె సాంబశివరావు, సీపీఐ మండల కార్యదర్శి నక్కా తిరుపతయ్య, రైతులు అంగిరేకుల చంద్రశేఖర్, అంగిరేకుల వెంకటరావు, ముప్వ చక్రవర్తి, సుబ్బారావు తదితరులు ఉన్నారు.

## మహిళా విద్యకు మార్గదర్శి 'జ్యోతిరావు పూలే'



రెంటచింతల, మండల రిపోర్టర్ -శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): సామాజిక సమానత్వానికి, మహిళా విద్యకు మార్గదర్శిగా జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల అభ్యున్నతి, విద్యాభివృద్ధి కోసం జీవితాంతం కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్తయని వక్తలు కొనియాడారు. స్థానిక గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మోహన్, కన్నెగంటి హనుమంతు ఫౌండేషన్ నిర్వాహకులు నారాయణపురం శ్రీనివాసరావు, బీజేపీ మండల అధ్యక్షుడు నాగిరెడ్డి పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా



నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మోహన్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మహాత్మ జ్యోతిరావు పూలే కృషి చిరస్మరణీయం అని పేర్కొన్నారు. సమాజాభ్యుదయం స్త్రీ విద్యతోనే సాధ్యమని భావించి ఎంతో కృషి చేశారన్నారు. పేదలు ఉన్నత స్థానానికి ఎదగాలంటే విద్యతోనే సాధ్యమని చెప్పిన వ్యక్తి పూలే అని కొనియాడారు. కన్నెగంటి ఫౌండేషన్ నిర్వాహకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ సంఘసంస్కర్తగా పూలే అందించిన సేవలను వివరించారు. దేశంలో అణిచివేతకు గురవుతున్న మహిళా లోకానికి అక్షర లోకాన్ని చూపించి మహిళా జ్యోతులుగా తీర్చిదిద్దిన మహోన్నత వ్యక్తి పూలే అని కొనియాడారు. సమాజ పురోగతిలో విద్య ప్రాముఖ్యాన్ని గుర్తించి 19వ శతాబ్దపు తొలినాళ్లలో నిమ్న జాతులు, మహిళల కోసం దేశంలో మొదటిసారిగా పాఠశాలలను ఏర్పర్చిన మహనీయుడు పూలే అన్నారు. అందరికీ విద్య కోసం, కుల వ్యవస్థను రూపుమాపేందుకు అహర్నిశలు పోరాడారన్నారు. అట్టడుగు కులాల ప్రజలకు సమాన హక్కులను సాధించడానికి సత్యశోధక్ సమాజ్ స్థాపించి సమాజ పరివర్తన కోసం కృషి చేసి దేశంలో సాంఘిక సంస్కరణ ఉద్యమంలో ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడిన పూలేను స్మరించుకోవడం విద్యుక్త ధర్మం అన్నారు. అలాగే మాచర్ల డివిజన్ కార్యాలయంలో జరిగిన పూలే జయంతి వేడుకల్లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సింగయ్య, అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ చంద్రశేఖర్, విద్యుత్తు బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం శ్రీనివాసరావు, ఏఈ సిహెచ్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొని పూలే సామాజిక సేవలను స్మరించి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## మంత్రి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన....

### నంద్యాల బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు అడ్వకేట్ హుస్సేన్ భాష



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని వారి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా ఎన్నికైన నంద్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు అడ్వకేట్ హుస్సేన్ భాష వారితోపాటు అడ్వకేట్లు సాయిరాం రాయల్ , మిట్నాల రాజేశ్వర్ రెడ్డి , తోట మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## : విద్యుత్ శాఖ వారి ఆకస్మిక తనిఖీలు



దోర్నాల మండలా రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా దోర్నాల మండలంలో ఈరోజు అనగా తేదీ 11 ఏప్రిల్ 2025 శుక్రవారం న విద్యుత్ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. విద్యుత్ శాఖ అధికారులు 36బృందాలుగా విడిపోయి సుమారు 19 గ్రామాలలో 3150సర్వీసులు ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. ఈ తనిఖీలలో అనధికారికంగా వాడుతున్న, మాల్ ప్రాక్టీస్ కేసులు మరియు అధిక లోడు వినియోగిస్తున్న వినియోగదారులు మీద కేసులు రాయడం జరిగింది. సుమారు 65 కేసులు లకు గాను ఒక లక్ష 48వేల రూపాయలు అపరాధ రుసుము విధించడం జరిగింది. ఈ తనిఖీలు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మార్కాపురం శ్రీ పి.వి. నాగేశ్వరరావు మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, , ఒంగోలు శ్రీమతి హైమావతి గారి ఆధ్వర్యంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మార్కాపురం శ్రీ ఎస్. సియా నాయక్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కంభం గిద్దలూరు పాలెం వివిధ మండలాల ఏఈలు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## 'డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ సేవా రత్న అవార్డు-2025 ఎంపికైన రావినూతల జయకుమార్."



సింగరాయకొండ, మండల రిపోర్టర్ అసమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్):- స్వర్ణ సోషల్ సర్వీసెస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వివిధ రంగాల్లో సేవ లు అందించిన వారికి ఈ అవార్డు ప్రధానం చేస్తారు. బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా, బాండెడ్ చైల్డ్ లేబర్స్, చైల్డ్ లేబర్, అలాంటి కార్యక్రమాల్లో విశేష కృషి వాటి నిర్మూలనకు తమ వంతు కృషిచేసి ప్రజల్లో మంచి అవగాహన కల్పించినందుకు గాను ప్రకాశం జిల్లా సింగరాయకొండ స్వచ్ఛంద సేవా సంస్థ సాంత్వనా సేవా సమితి డైరెక్టర్ రావినూతల జయకుమార్ కి ఈ అవార్డుని ఈనెల 14వ తేదీ రాజమండ్రిలో జరిగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగ ప్రధానం చేస్తున్నట్లు స్వర్ణ సోషల్ సర్వీసెస్ ఫౌండర్ అండ్ చైర్మన్ డా. లక్ష్మీ తెలిపారు.

## ఆధార్ అప్డేట్ కేంద్రాలను పెంచాలి...



ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): ఈరోజు ఎర్రగొండపాలెం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎర్రగొండపాలెం మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ నందు ఎర్రగొండపాలెం మండల కేంద్రంలో ఉన్నటువంటి ఆధార్ అప్డేట్ కేంద్రాల సంఖ్యను పెంచాలని కోరుతూ మండల ఈ ఓ ఆర్ డి ఈదుల రాజశేఖర్ రెడ్డి వినతి పత్రం అందించడం జరిగింది.. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం రేషన్ కార్డులో ఉన్నటువంటి ప్రతి ఒక్క లబ్ధిదారుడు ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని తెలపడం జరిగిందని ,అయితే ఎర్రగొండపాలెం పంచాయతీలో నాలుగు గ్రామ సచివాలయాలు ఉన్నప్పటికీ కేవలం ఒక్క సచివాలయంలో మాత్రమే ఆధార్ అప్డేట్ చేయడం జరుగుతుందని,ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గడువు కూడా త్వరలో ముగియబోతుందని కావున ఎర్రగొండపాలెం గ్రామ పంచాయితీలో ఆధార్ అప్డేట్ కేంద్రాలు సంఖ్య పెంచి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కోరడం జరిగింది.. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి గుండారపు ఈశ్వర్,జిల్లాకార్యవర్గ సభ్యులు అశోక్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు బాదరయ్య గౌడ్,పుల్లల చెరువు మండల అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి ,పోసాని శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు..

## ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి : ఈసీ నీలం సాహ్నీ



నూజివీడు ప్రతినిధి ఏప్రిల్ 11 శుభోదయం న్యూస్: ఏపీలో త్వరలో ఎన్నికల మోత మోగనుంది. స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించి ఏపీ ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ అధికారులకు సూచనలు చేశారు. పంచాయతీరాజ్, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలని నీలం సాహ్నీ ఆదేశించారు. రానున్న సంవత్సరంలో ఏపీలో జరిగే ఎన్నిలకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రణాళికా బద్ధంగా మాస్టర్ ట్రైనర్ శిక్షణ, పోలీస్ బలగాలు, ఎలక్ట్రోరల్ రోల్ అంశాలపై దృష్టి పెట్టాలన్నారు.

## రామగుండం నియోజకవర్గంలో అభివృద్ధి పనుల వేగవంతంపై ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాలు



రామగుండం మండలం రిపోర్టర్ - తిరుపతి, (శుభోదయం న్యూస్) పెద్దపల్లి జిల్లా రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ రామగుండం అభివృద్ధి కృషిలో భాగంగా మున్సిపల్ కార్పొరేషన్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎస్ టి పి (సెవెరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్) అధికారులు, మున్సిపల్ కార్పొరేషన్ లోని డిస్ట్రిక్ట్ ఇంజనీర్ (డి.ఈ), అసిస్టెంట్ ఇంజనీర్ (ఏ.ఈ)లు పాల్గొన్నారు.నియోజకవర్గంలోని అభివృద్ధి పనులు ఆలస్యం కావడాన్ని గమనించిన ఎమ్మెల్యే సమయానికి పనులు పూర్తవాలన్న లక్ష్యంతో అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ప్రజలకు మౌలిక వసతులు మెరుగుపరచడం, పారిశుద్ధ్య సేవలు మెరుగవడం, తాగునీటి సరఫరా, డ్రైనేజ్ వ్యవస్థల అభివృద్ధి వంటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. అదేవిధంగా, ఇరిగేషన్ శాఖ పనులు రైతులకు వాడుకకు అందుబాటులో రావాలన్న ఉద్దేశంతో వాటిని వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.ఎలాంటి లోపాలు లేకుండా, సమన్వయంతో, నాణ్యతతో కూడిన అభివృద్ధి పనులు జరిగేలా చూడాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజల అవసరాలు కేంద్రబిందువుగా తీసుకుని పనులను నిర్వహించాలనే స్పష్టమైన సూచనలు సమావేశంలో వ్యక్తమయ్యాయి.రాబోయే రోజుల్లో ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కూడా ఎమ్మెల్యే తెలిపారు.

## గన్నవరాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెడతా : యార్లగడ్డ గన్నవరం



: గన్నవరం, నియోజకవర్గం- ఇంచార్జ్ సురేష్ ( శుభోదయం న్యూస్): గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పరంగా, ప్రజా సమస్యల పరిష్కారంలోనూ రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెడతానని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు భరోసా ఇచ్చారు. గన్నవరం నియోజకవర్గంలో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన గన్నవరం లో శుక్రవారం సాయంత్రం పలు అభివృద్ధి పనులను యార్లగడ్డ ప్రారంభించిన అనంతరం అయన మాట్లాడుతూ అరాచకాలు అక్రమాలతో అల్లాడిన గన్నవరం ప్రజలకు గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం విజయం తర్వాత ప్రశాంతత లభించిందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో తాను ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల అమలుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. మల్లవల్లి పారిశ్రామివాడలో త్వరలో పూర్తిస్థాయిలో పరిశ్రమలు ఏర్పాటు అవుతాయని చెప్పారు. నియోజవర్గంలో 15 వేల మంది ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చానని ఆమెకు ఆమెను నిలబెట్టుకునేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం,



గ్రామపంచాయతీ, మండల పరిషత్ నిధులు మొత్తం రూ. 1.80కోట్ల ఖర్చు తో నూతనంగా నిర్మించిన పాత గన్నవరం లో%అఱఎ% శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి దేవాలయం బజార్ రోడ్, చెంచుల కాలనీ, వీనస్ రోడ్డు, మండల ఆఫీసు ప్రహరీ గోడ, శ్రీనగర్ కాలనీ రోడ్డులను ప్రారంభించిన యార్లగడ్డ రాయనగర్లో ఎన్టీఆర్ రోడ్డు లో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం రీచ్ రోడ్డు ప్రారంబించిన తదుపరి గన్నవరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజల నుండి వినతులు స్వీకరించి వాటిపరిష్కారానికై అధికారులతో ఫోన్లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొమ్మరాజు సుధీర్, ఎంపీటీసీ లు మద్దినేని వెంకటేశ్వరరావు, పడమట రంగారావు, గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య, కృష్ణ మిల్క్ యూనియన్ డైరెక్టర్ పాలడుగు నాని, గ్రామ పార్టీ అధ్యక్షులు జాస్తి శ్రీధర్, జాస్తి ఫణి, దేవినేని సులోచన, పంచాయతీరాజ్ డిఈ, ఏఈ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత క్యాన్సర్ పరీక్షా శిబిరాన్ని ప్రారంభించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి



(శుభోదయం న్యూస్) : బుట్టాయిగూడెం / జీలుగుమిల్లి : మండల కేంద్రంలోని బుట్టాయిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గురువారం ఆత్మ బంధువుల సేవా సంఘం తాడేపల్లిగూడెం వారిచే వెజ్జ వెంకటేశ్వరరావు నాయుడు ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షా శిబిరాన్ని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ఆంధ్రప్రదేశ్ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, ఏజెన్సీ టైగర్ కరాటం రాంబాబు, జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ , జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, ముఖ్యతిధులుగా పాల్గొన్నారు. ఆత్మబంధువుల సేవా సంఘం తాడేపల్లిగూడెం గ్రేస్ కార్నర్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష శిబిరం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మళ్ళ నరసయ్య, చేతులు మీదుగా ప్రారంభించారు. బుట్టాయిగూడెం మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో



నిర్వహించిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షా శిబిరం లో క్యాన్సర్ అనే భయంకరమైన జబ్బు అనే అపోహతో కొంతమంది ప్రజలు ఉన్నారని అది వాస్తవం కాదని దానికి సంబంధించిన అనేకమైన మందులు అందుబాటులో ఉన్నాయని వాటికన్నా ముందు మనం మన అలవాటులను మార్చుకోవాలని అన్నారు. పొగాకు, సిగరెట్లు, మద్యపానానికి దూరంగా ఉండటం వల్ల క్యాన్సర్ అనే మహమ్మారి నుండి బయటపడవచ్చు అని ఎమ్మెల్యే అన్నారు. కూటమి ప్రభుత్వం తరపున మా పూర్తి సహాయ సహకారాలు ఎప్పుడు ప్రజలకు ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎపిఓ రాములు నాయక్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కుసుమ, జనసేన పార్టీ పాదం కృష్ణ, వెజ్జ వెంకటేశ్వరరావు నాయుడు, వెజ్జ దుర్గాప్రసాద్, వెజ్జ సాయి కృష్ణ, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సభ్యులు గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రామాలయం వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే - చిర్రి



(శుభోదయం న్యూస్), జీలుగుమిల్లి : శ్రీరామనవమి పండుగను గ్రామంలో వాడవాడల ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రజలు జరుపుకుంటున్నారని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సొంత పంచాయతీ అయినా తాటియాకులగూడెంలో శ్రీరామనవమి సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో అదృష్టంగా భావించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పెద్దల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే స్వగ్రామం బర్రింకలపాడు లో పూర్వం నుండి తాతలు ముత్తాతలు నుండి తండ్రులు శ్రీరామనవమి ఘనంగా జరుపుకునే వారని ఎమ్మెల్యే అన్నారు. ఆ సీతారాముల అనుగ్రహం ఎల్లప్పుడు ప్రజలపై ఉండాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ధన దాన్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, ఆ పార్టీ మండల అధ్యక్షులు పసుపులేటి రాము, సర్పంచ్ వనమా రాంబాబు, బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, జనసేన గ్రామ పార్టీ ప్రెసిడెంట్ రాయి సుబ్బారావు, పాలోజి దుర్గాప్రసాద్, నరగాని నరేంద్ర, వార్డు మెంబర్ అమృతపల్లి రవి, కూరాకుల రామాంజనేయులు, మేకల శ్రీను, కేసుబోయిన అబ్బులు తదితర గ్రామస్తులు, జనసేన కార్యకర్తలు వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎక్సైంజ్ అధికారుల నిర్లక్ష్యంతోనే యువకుడు మృతి చెందాడు సిపిఎం మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు



(శుభోదయం న్యూస్),: జీలుగుమిల్లి : మండలంలోని పి.రాజవరం గ్రామంలో మద్యానికి బానిసై మృతి చెందిన కాకాని వంశీ (22) మృతి చెందడం చాలా బాధాకరని రాష్ట్రంలో బెల్ట్ షాపులు లేకుండా చేస్తామన్న కూటమి ప్రభుత్వం మండలంలో పంచాయతీకి ఐదు బెల్ట్ షాపులు ఉన్న ఎక్సైంజ్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తి నట్టుగా అటువైపు కన్నెత్తి చూడకపోవడం ఉన్నత అధికారులు ఒకసారి ఆలోచించాల్సిన విషయం అని తెల్లం దుర్గారావు అన్నారు. విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుగు తున్నప్పటికి సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఎక్సైజ్ అధికారులను సి పి ఎం మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు ప్రశ్నించారు. వంశీ మృతికి ఎక్సైంజ్ అధికారుల నిర్లక్ష్యమేనని అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే బెల్ట్ షాపులు పెరిగి పోయాయని మద్యానికి బానిసై కాకాని వంశీ మృతి చెందాడని ఆయన అన్నారు. మృతి చెందిన వంశీ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెల్లం దుర్గారావు డిమాండ్ చేశారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభా పురస్కారం -2025




మార్కాపురం, శుభోదయం న్యూస్: మార్కాపురం పట్టణంకు చెందిన ప్రముఖ ఇంగ్లీష్ అధ్యాపకులు శ్రీ కె బెన్హర్ రవి కుమార్ తర్లుబాడు బిఎడ్ కళాశాలలో అధ్యాపకుడిగా చేస్తూ తమ సేవలను అందించారు. అందుకుగాను ఆయనకు " డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభా పురస్కారం -2025" కు ఎంపికయ్యారు. సౌతెర్న్ ప్రైవేటు లెక్చరర్స్ , టీచర్స్ ఆర్గనైజేషన్ ఎస్ పి ఎల్ టి ఓ%ర% అందించనున్న ఈ జాతీయపురస్కారాన్ని ఈనెల 13 న తారీఖున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం లో నిర్వహించే కార్యక్రమంలో అందుకోనున్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ కాంప్లెక్స్ లలో స్పోకెన్ ఇంగ్లీష్, మెథడ్స్ ఆఫ్ ఇంగ్లీష్ వంటి అంశాలను బోధిస్తూ అందరి మన్ననలు పొందారు. జిల్లా కేంద్రంలోని ఒంగోలులో పోలీస్ అకాడమీ లో ఎస్సైలు, సిఐలు, లకు స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్ లు %ూ% క్లాసులు నిర్వహించారు.ఐదు రాష్ట్రాల్లోని విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న అధ్యాపకులను 150 మందిని ఎంపిక చేయడం జరిగింది.. రెండు దశాబ్దాలుగా అభివృద్ధి,సంక్షేమ సంఘంలో ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులకు మంచి ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దారు. సామాజిక కార్యక్రమాల్లో అన్నింటిలో ముందుండేవారు. అందుకుగాను రవికుమార్ సంస్థ చైర్మన్ నాగయ్య ఎంపిక చేయడం జరిగింది. పోలీస్ ట్రయినింగ్ కళాశాలలో పోలీస్ ఉన్నాతాధికారులు రవికుమార్ ని అభినందించారు. బెన్హర్ రవికుమార్ ఈ అవార్డుకి ఎన్ని కావడంపై కాలేజీ యాజమాన్యం, కరస్పాండెంట్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు,హర్ష%శీ% వ్యక్తం చేశారు.

# విరూపాక్షపురంలో కుల దురహంకార ఘటన బండి నెమ్మదిగా నడపన్నందుకు గిరిజనులపై అగ్రకులాల మూకుమ్మడి దాడి



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : ద్విచక్ర వాహనాన్ని నెమ్మదిగా నడమన్నందుకు అగ్ర కులాలు గిరిజనులపై మూకుమ్మడిగా దాడి చేసిన ఘటన తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం విరూపాక్షపురం గిరిజన కాలనీలో శుక్రవారం చోటు చేసుకుంది. బాధిత గిరిజనుల కథనం మేరకు..గద్దగుంట గ్రామానికి చెందిన వన్నెకాపు సుబ్రమణ్యం కుమారుడు చైతన్య శ్రీకాళహస్తి నుంచి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంలో వెళ్తున్నాడు. ఈ క్రమంలో విరూపాక్షపురం ఎస్టి కాలనీ వద్ద బండి వేగంగా నడపడంతో రోడ్డు దాటుతున్న ఓ చిన్నారిని ఢీకొట్ట బోయాడు. ఈ సమయంలో అక్కడే



ఉన్న నాగయ్య, వెంకటేష్ లు బండి నెమ్మదిగా నడపొచ్చు కదా అంటూ చైతన్యను నిలదీశారు. దీంతో అహం దెబ్బతిన్న చైతన్య రోడ్డుపైనే నాగయ్య, వెంకటేష్ పై దాడి చేశాడు. అక్కడితో ఆగకుండా గద్దగుంటకు వెళ్లి మరో 20 మందితో తిరిగి వచ్చి ఇంకోసారి నాగయ్య, వెంకటేష్ లపై విచక్షణారహితంగా దాడి చేశాడు. అగ్ర కులస్తుల దాడిలో తీవ్రంగా గాయపడ్డ నాగయ్య(60), వెంకటేష్(30)లను చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘటనపై తొట్టంబేడు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గిరిజనులపై అహంకారపూరితంగా దాడికి దిగిన అగ్రకులస్తులపై అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య డిమాండ్ చేశారు.

# భూవివాదం లో మహిళకు గాయాలు





శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): మండలంలోని తొండమనాడు వద్ద శుక్రవారం జరిగిన భూవివాదంలో యం.మునెమ్మ గాయాలపాలై తిరుపతి హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు.స్థానికులు కథనం మేరకు తొండమనాడులో మునెమ్మ కుటుంబ సభ్యులకు,కునుము,లోకేశ్వర రెడ్డి కుటుంబాలకు గత కొంతకాలంగా భూ విదాలు నడుస్తున్నాయి.ఈ నేపథ్యంలో శుక్రవారం మద్యాహ్నం పొలం వద్ద మరోసారి వివాదం తలెత్తడంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగినట్లు సమాచారం.ఈ తోపులాటల్లో మునెమ్మ రాయి పైన పడటంతో తల లోపలభాగం గాయమై స్పృషతప్పి పడిపోయినట్లు సమాచారం .వెంటనే బంధువులు ఆమెను శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం అక్కడ నుంచి తిరుపతి కి తరలించినట్లు సమాచారం. ఈ మేరకు బాధితరాలు కుమారుడు మునెయ్య రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు బాధిత కుటుంబీకులు తెలిపారు.

# పారదర్శకంగా భూముల రీ సర్వే -ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భూముల రీసర్వే పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి చెప్పారు. శ్రీకాళహస్తి మండలం మన్నవరంలో శుక్రవారం రీ సర్వే గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో దీర్ఘ కాలికంగా భూ సమస్యలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అత్యధికంగా భూముల సమస్యలు వస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర భూముల రీ సర్వే చేయాలని నిర్ణయించిందన్నారు. ఈ రీ సర్వే రైతుల సమక్షంలోనే వివాదాలకు తావులేకుండా రెవిన్యూ సిబ్బంది చేస్తోందన్నారు. మొదటి విడతలో భాగంగా ఎర్రగుడిపాడు రెవిన్యూ పరిదిలో రీ సర్వే పూర్తి చేశామన్నారు. రెండవ విడతలో మన్నవరంలో 4,125 ఎకరాలు, కొత్తపల్లి చింతలలో 425 ఎకరాల్లో రీ సర్వే చేస్తున్నామన్నారు. ఇందుకోసం మన్నవరం పరిధిలో ఆరు, కొత్తపల్లిచింతల పరిధిలో రెండు బృందాలు ఏర్పాటు చేశామన్నారు. ఒక్కో బృందంలో వీఆర్వో, విలేజ్ సర్వేయరు, వీఆర్ ఏ సభ్యులుగా ఉంటారన్నారు. మొదటగా గ్రామ సభ ఏర్పాటు చేసి రీ సర్వే మొదలు పెడతామన్నారు. రైతుల నుంచి ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ సభలో స్వీకరిస్తామన్నారు. రీ సర్వేలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే రైతులు తెలియచేయాలని ఆర్డీవో బానుప్రకాశ్ రెడ్డి కోరారు. రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో రైతుల జాబితా ప్రదర్శిస్తామన్నారు. ఇందులో ఏవైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తామన్నారు. రైతులు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఇన్ ఛార్జి తహసీల్దారు ప్రేమ్ కుమార్, ఐఓఎస్ రాంప్రసాద్, మండల సర్వేయరు పురుషోత్తం, వీఆర్వో వినోద్ కుమార్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# : పూలే - నిఖార్సైన అభ్యుదయ వాది బిసి విభాగం, తెలుగుదేశం పార్టీ



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అవిశ్రాంతంగా కృషి చేసిన తొలితరం మహనీయులు, ప్రముఖ సంఘ సంస్కర్త, మహాత్మా జ్యోతిరావు పూలే నిఖార్సైన అభ్యుదయ వాది అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు కొనియాడారు.మహాత్మా జ్యోతీరావు పూలే జయంతిని పురస్కరించుకొని ఈరోజు తెలుగుదేశం పార్టీ బిసి విభాగం ఆధ్వర్యంలో స్థానిక 18 వ వార్డు పరిధిలోని పూసల వీధి కూడలిలో పూలే చిత్రపటానికి పూజలు చేసి నివాళులు అర్పించి, అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు.బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశేష కృషిచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే గారి స్ఫూర్తిని కొనసాగిస్తూ, స్వర్గీయ యన్టీఆర్ గారి ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బిసి వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, వారి సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతున్నారని తెలుగుదేశం పార్టీ, రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి కొనియాడారు.సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన మహాత్మా జ్యోతిబా పూలే ఆలోచనలను ప్రతిబింబించే విధంగా మన చంద్రబాబు నాయుడు గారు పి4 అనే నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టి, పేదరికం లేని సమాజాన్ని నిర్మించడానికి కృషి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి కొనియాడారు.సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, వారి విద్యాభివృద్ధి కోసం జీవితాంతం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది, మహాత్మా జ్యోతిబా పూలే ఆలోచనలను ముందుకు తీసుకెళ్ళడానికి మన చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు కొనియాడారు.మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ప్రతిఒక్కరికి స్ఫూర్తిదాయకం అని, పూలే ఆశయ సాధనకు పునరంకితం కావడమే మనం పూలే గారికి అర్పించే ఘన నివాళి అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, బిసి విభాగం నాయకులు పేట బాలాజీ రెడ్డి, దొరైరాజ్ రెడ్డి, నాగమల్లి దుర్గా ప్రసాద్, కన్నావరం హరిబాబు, మునిరాజా యాదవ్, శ్రీనివాసులు రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, కోట చంద్రశేఖర్, భాస్కర్, మణి, నాగరాజు, వినయ్, మురళి, సునీల్, శివ, కృష్ణమూర్తి, రామచంద్రయ్య, గురుమూర్తి, రమేష్, మురళి, వంశీ, రియాజ్, ముజీబ్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ ఇ.ఈ శివారెడ్డిని సన్మానించిన గాలి మురళి నాయుడు



శ్రీ కాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : నియోజకవర్గ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా నూతనంగా విచ్చేసిన శివారెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి దృశ్యాలువతో సన్మానించి తీర్థ ప్రసాదాలను తొట్టంబేడు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గాలి.మురళీ నాయుడు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల ముందు పనిచేసిన నీరు, చెట్టు బిల్లులు ఇప్పటివరకు చెల్లించలేదని,గత ఐదు సంవత్సరాల ముందు గ్రామాలలో కాంట్రాక్టర్లు కాకుండా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, దివంగత నేత స్వర్గీయ బొజ్జల గోపాల కృష్ణారెడ్డి గ్రామములలోని చెరువులు, తూములు, పంట కాలువలు వరవకాలువల పనులను రైతులకు ఇవ్వడం జరిగింది. దానితో రైతులు పనులు చేపట్టి పూర్తి అయిన తరువాత గవర్నమెంట్ మారడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని వీలైనంత త్వరితగతిన జీఎస్టీని తొలగించి బిల్లులను రైతులకు చెల్లించాలని శివారెడ్డిని కోరడం జరిగింది. ఆయన స్పందిస్తూ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షులు ప్రకాష్ నాయుడు, డి.ఈ ఆదినారాయణ నాయుడు, టెక్నికల్ ఆఫీసర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రోడ్డును త్రవ్వేసినఎంజీఎం యాజమాన్యం



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : ప్రభుత్వ నిధులతో వేసిన రోడ్డును ఎంజీఎం యాజమాన్యం తవ్వేసిన ప్రవేశి రోడ్డుకు అడ్డుగా గేట్లను అమర్చారు. దీనిపై ఏ ఒక్క అధికారి కానీ పట్టించుకోలేదు. రోడ్డు నాదే అని ఆక్రమించి అందులో ప్రభుత్వం నిదులుతో వేసిన రోడ్డును తవ్వేసి రెండు వైపులా గేట్లు ఏర్పాటు చేసుకుని ఏ క్షణమైనా దారి మూసివేస్తా అంటున్న ఎంజీఎం యాజమాన్యం. వివరాల్లోకెళ్తే శ్రీకాళహస్తి పట్టణం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నుండి సాయిబాబా గుడికి వెళ్లే మార్గం మధ్యలో గల రోడ్డు దశాబ్దాలు కాలంగా అన్ని వర్గాల ప్రజలకు వాహనదారులకు అనుకూలంగా ఉంది అయితే దానికి ప్రభుత్వ అధికారులు పంచాయతి రాజ్ నిధులతో రోడ్డు వేశారు. ఈ రోడ్డు తమది అంటూ శ్రీకాళహస్తి ఎంజిఎం యాజమాన్యం రోడ్డును తవ్వేసి ఆ రోడ్డులో ఉన్న తారు కంకరని ప్రభుత్వ ఆసుపత్రి వెనక గోడ కింద ఉన్న ఎంజీఎం స్కూల్ కి వెళ్లే దారిలో రోడ్డు వేసుకోవడం జరిగింది. ఆ రోడ్డుకు రెండు వైపులా గేట్లు ఏర్పాటు చేసి ఈ రోడ్డు ఎంజీఎం సంస్థలది అని ఎవరైనా ప్రవేశిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని నోటీసులు కూడా అంటించేశారు. ఇంత వరకు బాగానే ఉన్నా శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలంటే ఇదో చక్కని మధ్య రోడ్డు మార్గం ఈ రోడ్డుని మూసి వేస్తే ఎప్పుడైనా శ్రీకాళహస్తి పట్టణంలో ట్రాఫిక్ జామ్ అయినప్పుడు అంబులెన్స్ సర్వీసులు ఈ రోడ్డు గుండా ప్రభుత్వ ఆసుపత్రికి సులభంగా చేరుకుంటాయి. అంతేకాక ఈ రోడ్డు మార్గం ద్వారానే ప్రభుత్వ మహిళలు కాలేజీ. పురుషులు కాలేజీలు పిచ్చాటూరు మార్గం. వరదయ్యపాలెం మార్గం ద్వారా వచ్చే విద్యార్థులకు అనువుగా ఉంటుంది. ఇకనైనా అధికారులు స్పందించి ఈ రోడ్డు ప్రభుత్వాన్నిదా కాదా తేల్చాలని స్థానికులు కోరుతున్నారు.ప్రతి స్థలం దగ్గర ఎంజీఎం యాజమాన్యం వింత పోకడలు అవలంబిస్తూ ప్రతిసారి స్థానిక రాజకీయాన్ని తన జాగీరులా ఉపయోగించుకుంటారు.వెంటనే ప్రభుత్వ అధికారులు. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్పందించి ప్రభుత్వ రోడ్డును కాపాడాలని శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# : తుకారామ్ గేట్ లో హనుమాన్ జయంతి కార్యక్రమం ఏర్పాట్లు పూర్తి.. ఆదం భరత్ కుమార్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు..




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, ( శుభోదయం న్యూస్), ఏప్రిల్ 11: సికింద్రాబాద్ నియోజకవర్గం అడ్డగుట్ట డివిజన్ పరిధిలో హనుమాన్ జయంతి కార్యక్రమం ఏర్పాట్లు పూర్తి అయినవి. మీ యొక్క కార్యక్రమాన్ని సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ సోదరులు ,ఆదం




భరత్ కుమార్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆనవాయితీగా ఈ యొక్క హనుమాన్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో యావత్ భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుకున్నారు.

# దుష్ట పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదకరంలో పడింది! సిపిఐ నాయకులు వీరారెడ్డి ధ్వజం




టంగుటూరు మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) :- దుష్ట పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని సిపిఐ నాయకులు కె వీరారెడ్డి శుక్రవారం అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం టంగుటూరులో జరిగిన ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ లౌకికవాదం సమానత్వం సామాజిక న్యాయ స్ఫూర్తికి విరుద్ధంగా మోడీ పాలన సాగుతుందన్నారు. కేంద్రం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల ఫలితంగా కార్పొరేట్ కంపెనీల వద్ద సంపద పోగు పడిందని ఫలితంగా ద్రయోల్బలం నిరుద్యోగం పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా సామాన్య జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోయాని ప్రధానంగా జాతీయ విద్యా విధానం ఒకే భాష ఒకే విధానమైన ఆహారపుటలవాట్లను సాంస్కృతిక ఆచార వ్యవహారాలతో ప్రజల మధ్య అంతర్యాలు ఏర్పరుస్తున్నాయన్నారు. ఆర్థిక వనరుల పెంపకం ప్రకృతి వైపరీత్యాల నిర్వహణ నష్టపరిహారాల చెల్లింపుల్లోనూ జీఎస్టీ వసూళ్లలోను రాష్ట్రాలకు ఇవ్వాల్సిన వాటల్లోను వ్యత్యాసం చూపించడం దారుణమన్నారు. అదేవిధంగా ధరల నియంత్రణలోను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందేయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కొండపి నియోజకవర్గం నాయకులు టీ ప్రభాకర్ రావు ఆర్ లక్ష్మి జి ప్రసాద్ సుబ్బారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## నార్పలలో జరిగిన దొంగతనాల కేసుల్లో ముగ్గురు అరెస్ట్....

గత కొంతకాలంగా జరిగిన దొంగతనాలలో పోలీసులు ముగ్గురు వ్యక్తులను పట్టుకున్నారు. ఈ సందర్భంగా సింగనమల సిఐ కౌలుట్లయ్య పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ.. నార్పలలో సాకల వీధిలో జరిగిన దొంగతనం కేసు, నార్పల క్రాసులో రాజు హోటల్ దగ్గర జరిగిన దొంగతనం కేసుల్లో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశామని సీ ఐ తెలిపారు. నిందితుల్లో మట్లగొంది ప్రవీణ్, శ్రీకాంత్, ధనరాజులను నార్పల క్రాస్ లో అనుమానాస్పదంగా తిరుగుతుండగా పట్టుకున్నామన్నారు. వారు దొంగలించిన సొమ్మును అమ్మడానికి 2 వీలర్ లో అనంతపురం తీసుకెళ్తూ నిందితుల పట్టుబడ్డారన్నారు వారి వద్ద నుండి 7 జతల బంగారు కమ్మలు, రెండు తాళిబొట్లు, ఒక లక్ష్మీ బిల్లా, ఒక తాళిబొట్టు, మూడు జతల వెండి గొలుసులు, ఒక మోటార్ వెహికల్ ను స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిని విచారిస్తే గత కొంతకాలంగా విలాసాల ఆలవాటుబడి చెడు వ్యసనాలకు బానిసై తాగుడు దుర అలవాట్లకు లోనై ఈజీగా డబ్బు సంపాదించడం లక్ష్యంతో దొంగతనాల పాటుపడినట్లు తెలిపారు. పగలంతా ఊర్లో తాళాలు వేసిన ఇళ్లను రెక్కి నిర్వహించి, రాత్రిపూట దొంగతనాలకు పాల్పడేవారన్నారు. ఈ సందర్భంగా దొంగతనాల సంబంధించి వ్యక్తులను కష్టపడి పట్టుకొని వారి వద్ద నుంచి సొమ్మును రికవరీ చేసిన నార్పల ఎస్ఐ సాగర్ ను పోలీసులు రాఘవేంద్ర, భార్గవ్, చలపతి, జగదీష్ నాయక్ ,అనిల్, కుమార్, హరి లను సిఐ అభినందించారు కష్టపడి దొంగతనాలు నివారించి దొంగలను పట్టుకున్న పోలీసులకు రివార్డులను ఇవ్వడానికి జిల్లా ఎస్పీకి తాము సిఫార్సు చేస్తామన్నారు. నార్పలలో తమ మాటను గౌరవించి కొందరు సీసీ కెమెరాలు పెట్టుకోవడం వల్లే నిందితులను పట్టుకోవడంలో తమకు సులువైందన్నారు. ఇంకా చాలామంది సీసీ కెమెరాలు పెట్టుకోవాలని సూచించారు....

# తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ .....

నార్పల మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ఆకుల విజయ్ కుమార్ బాబు నివాసానికి విచ్చేసిన శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ . సీనియర్ నాయకులు ఆకుల ఆంజనేయులు నివాసంలో ఆయనను కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.నార్పల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆకుల విజయ్ కుమార్ బాబుతో కలిసి టిడిపి కార్యకర్తలతో మాట్లాడి, నార్పల మండలంలోని సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కార దిశగా ముందుకు తీసుకువెళ్లాలని దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే. ఆకుల విజయ్ కుమార్ బాబు నివాసానికి విచ్చేసి వారిచ్చిన ఆతిథ్యం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పల్లెకు పోదాం కార్యక్రమం గావ్ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా

## కౌతాళం తహసీల్దార్ కార్యాలయంలో పర్యటించిన బిజెపి కర్నూల్ జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ.

:కౌతాళం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంకి బిజెపి మండల అధ్యక్షులు యాంకన్న మరియు బూత్ అధ్యక్షులు కార్యకర్తలతో కలిసి మండలంలోని రెవెన్యూ సమస్యలను మరియు భూ సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరడం జరిగింది.మరియు ముఖ్యంగా ప్రజలకు వివిధ గ్రామాల రెవెన్యూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజా సమస్యలను త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్. కు బిజెపి కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ తెలియ పరిచారుఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు యాంకన్న మరియు గ్రామ బూత్ అధ్యక్షులు,బిజెపి నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.